తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4

సంచిక : 27

పేజీలు - 8

వెల- రూ 5:00

prajamantalu.com

# ప్రజా మంటలు

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శుక్రవారం 16, జూన్-2023


**ఛత్తీస్‌ఘడ్ రైతులకే ఎక్కువ లాభాలు**



6లో..


Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahababubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri


## కేసీఆర్‌కు మాత్రమే దేశసారధ్యం సాధ్యం

- ప్రత్యామ్నాయ కోసం ప్రజల ఎదురుచూపు
- కాంగ్రెస్, బీజేపీలపై ప్రజలు విసిగివేసారి పోయారు
- మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అభిప్రాయం



**నిజామాబాద్ జూన్15(ప్రజామంటలు):** దేశ రాజకీయాలను ముఖ్య మంత్రి కేసీఆర్ నిశితంగా పరిశీలిస్తు న్నారని, జాతీయ రాజకీయాల్లో తన వంతు పాత్ర పోషిస్తారని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి పునరుద్ఘాటించారు. చాలామంది కెసిఆర్ సైలెంట్ అయ్యరని, బిజెపితో రాజీపడ్డారని చేస్తున్ వ్యాఖ్యల్లో నిజం లేదని అన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు చేపడుతున్న బిజెపిని గద్దె దింపాల్సిన అసవరం ఉందన్నారు. తెలంగాణ బిజెపి నేతలు యాగీ చేయడం తప్ప రాష్ట్రానికి ఉపయోగపడే పనులు ఒక్కటీ చేయడం లేదన్నారు. దేశానికి నాయకత్వం వహించే దక్షత సీఎం కేసీఆర్‌కు ఉన్నాయని... సీఎం నేతృత్వంలో ప్రత్యామ్నాయ కూటమి ఏర్పడాలని ఆకాంక్షించారు. దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయం రావాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఆయనతోనే దేశ రాజకీయాల్లో మార్పు సాధ్యమని అన్నారు. దేశంలో ప్రజలు ప్రత్యామ్నా యాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. బిజెపి తొమ్మిదేళ్ల పాలనతో విసిగిపోయారని అన్నారు. బిఆర్ఎస్ రానున్న రోజుల్లో తన శక్తిని చాటులుందని అన్నారు. మహారాష్ట్రలో ఇప్పటికే కదలిక మొదలయ్యిందని అన్నారు. జిఎస్టీ వసూళ్లు, నోట్ల రద్దు, నిరుద్యోగం, పెట్రో ధరల పెంపుతో బిజెపి రంగు బయటపడిందని అన్నారు. ప్రత్యామ్నాయ ఫ్రంట్‌కు నాయకత్వం వహించే శక్తియుక్తులు కేసీఆర్‌కు మాత్రమే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. మోదీ నాయకత్వంలో బ్యాంకులు మిగతా 5లో..

## మత మార్పిడి వ్యతిరేక చట్టానికి చెల్లుచీటి

- సావర్కర్, హెడ్గేవార్‌ల పాఠ్యాంశాల తొలగింపు
- బిజెపి ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష
- కేబినేట్‌లో పలు నిర్ణయాలకు ఆమోదం

**బెంగళూరు,జూన్15 :** గత బిజెపి ప్రభుత్వం తీసుకుని వచ్చిన మత మార్పిడి వ్యతిరేక చట్టాన్ని కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. బిజెపి నిర్ణయాలను సమీక్షించాలని కూడా నిర్ణయించింది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం జరిగిన కేబినెట్ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు తీసుకుంది. మత మార్పిడి వ్యతిరేక చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించింది. కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం చేసిన చట్టాలన్నింటినీ సమీక్షించి అవసరమైతే రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. పాఠశాల స్థాయి హిస్టరీ సిలబస్‌తో పాటు వ్యవసాయ మార్కెట్‌లపై చట్టం కూడా మార్పులకు సిద్ధరామయ్య కేబినెట్ గురువారం ఆమోదిం చింది. గత నెలలో కర్ణాటకలో కాంగ్రెస్ అఖండ విజయం సాధించిన తర్వాత.. గత బీజేపీ ప్రభుత్వ విధానాలను సమీక్షించనున్నట్లు కొత్త ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే, వాటిని సరిదిద్దుతామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర లా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్‌కే పాటిల్ కేబినెట్ సమావేశం అనంతరం తెలిపారు. గతేడాది మేలో అప్పటి బీజేపీ ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా మత మార్పిడికి వ్యతిరేకంగా చట్టం చేసింది. సెప్టెంబర్ బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. మైనార్టీలను వేధించే సాధనమే మతమార్పిడి వ్యతిరేక చట్టమని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వాదించాయి. ఈ చట్టాన్ని సిద్ధరామయ్య బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించారు. మన చట్ట ప్రోత్సహాల ద్వారా బలవంతపు మతమార్పిడిని ఆపగలదు.. అలాంటప్పుడు కొత్త చట్టం అవసరమేంటీ? మైనార్టీలను బెదిరించడం, వేధించడం కోసమే ఈ చట్టం అని సిద్ధరామయ్య అన్నారు. ఈ విషయం కోర్టు దాకా వెళ్లింది. మతస్వేచ్ఛను ఉల్లంఘించడమే కొత్త చట్టం అని క్రైస్తవ సంస్థలు వాదించాయి. మరోవైపు బీజేపీ సైద్ధాంతిక గురువు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వ్యవస్థాపకులలో ఒకరైన వీర సావర్కర్, కేబీ హెడ్గేవార్‌ల అధ్యాయాలను పాఠశాల చరిత్ర పుస్తకాల నుంచి తొలగించాలని కేబినెట్ నిర్ణయించిందని పాటిల్ చెప్పారు. గతేడాది పాఠశాల విద్య సెలబస్‌లో ఆ రెండు అధ్యాయాలు జోడించబడ్డాయి. దానితో పాటు పాఠశాల సిలబస్‌లో మిగతా 7లో..

## అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అగ్రగామి

- మౌలిక సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు
- పల్లె ప్రగతి కార్యక్రమంలో స్పీకర్ పోచారం



**బాన్సువాడ,జూన్15 :** అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందని శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం అత్యధికంగా నిధులను మంజూరు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు గ్రామంలో పల్లె ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ పారిశుధ్య కార్మికులను సన్మానించి మాట్లాడారు. 2004 నుంచి 2014 వరకు గత ప్రభుత్వాలు గ్రామాలలో మౌలిక వసతుల కోసం రూ. 12,000 కోట్లు ఖర్చు చేస్తే తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలలో రూ.58,000 కోట్లు ఖర్చుచేసిందని వెల్లడించారు. తాగునీటి కోసం రూ. 36,000 కోట్లు ఖర్చు చేసి ఇంటింటికి తాగునీరు అందిస్తుందని పేర్కొన్నారు.బ్రిడ్జిల నిర్మాణం రూ. 9,797 కోట్లు , సీసీ రోడ్లకు రూ. 2,310 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు.ప్రతి గ్రామానికి ట్రాక్టర్, నీళ్ల సరఫరా కోసం ట్యాంకర్ ఇచ్చామని ఆయన అన్నారు. పల్లె దవాఖానల ఏర్పాటుతో వైద్యాన్ని సీఎం కేసీఆర్ ప్రజల ముంగిట తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పింఛన్లు అందిస్తున్నామని స్పీకర్ వివరించారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా నగదు సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనేనని వెల్లడించారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. గుజరాత్ లో మాదిరిగా మోటార్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేస్తుండగా తెలంగాణలో కూడా మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం సూచిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ఒప్పుకోలేదన్నారు. గొంతులో ప్రాణం ఉండగా ఒప్పుకోనని అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని స్పీకర్ గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీరు నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి వస్తున్నాయని తెలిపారు. కొల్లూరు గ్రామంలో అదనపు తరగతి గదులను స్పీకర్ పోచారం ప్రారంబించారు. సిసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి, నాగారం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, ముదిరాజ్ సంఘం భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు డి. అంజిరెడ్డి, బాన్సువాడ ఆర్డీవో రాజా గౌడ్, డీఎస్పీ జగన్నాథ రెడ్డి, మండలాధ్యక్షురాలు నీరజా వెంకట్రాంరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి మరో మేడు పురస్కారాలు

**హైదరాబాద్,జూన్15 :** తెలంగాణకు కేంద్ర ప్రభుత్వ అవార్డుల పరంపర కొనసాగుతున్నది. రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు ఇప్పటికే పలు జాతీయ అవార్డులు అందుకోగా తాజాగా కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన నాలుగో జాతీయ జల అవార్డుల్లో రాష్ట్రానికి మూడు పురస్కారాలు లభించాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జగన్నాథపురం గ్రామ పంచాయతీకి జాతీయ ఉత్తమ పురస్కారం లభించగా, ఉత్తమ జిల్లా కేటగిరీలో ఆదిలాబాద్‌కు మూడో స్థానం, ఉత్తమ సంస్థల విభాగంలో ఉర్దూ వర్సిటీకి రెండో స్థానంలో నిలిచాయి. ఈనెల 17న ఢిల్లీలో ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డుల ప్రదానం జరుగనుంది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్లలె ప్రగతి దినోత్సవం నిర్వహిస్తున్న రోజునే ఈ అవార్డు లభించడం విశేషం.

# దేశమంతా తెలంగాణ మోడల్ అమలు కావాలి

- సాగు, తాగునీరు, విద్యుత్ అందరికీ అందాల్సిందే
- మహారాష్ట్రలో తాగునీటికి ఇంత కటకటా
- దేశంలోని ప్రతి గ్రామానికి, ప్రతి గల్లీకి తెలంగాణ పథకాలు వివరిస్తా
- రైతులు బలహీనులు కాదు... దేశాన్ని నడిపేడ శక్తులు
- నాగపూర్‌లో బిఆర్ఎస్ కార్యాలయ ప్రారంభంలో కెసిఆర్






> దేశంలోని ప్రతి గ్రామానికి, ప్రతి గల్లీకి వెళ్లి తెలంగాణ పథకాలు వివరిస్తాం అని స్పష్టం చేశారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీని ప్రారంభించిన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. బలహీనులు కాదు.. దేశాన్ని నడుపుతున్న బలమైన శక్తులు అని కేసీఆర్ ప్రశంసించారు. రైతులను అవమానించే వారికి తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. దేశానికి అన్నం పెట్టే రైతు పార్లమెంట్‌లో చట్టాలు చేయలేడా? అని ప్రశ్నించారు. దేశంలో 48 శాతం మంది రైతులే ఉన్నారు.

**నాగ్‌పూర్‌జూన్12(ప్రజామంటలు) ::** దేశమంతా తెలంగాణ మోడల్ అమలయ్యే వరకు పోరాడుతూనే ఉంటానని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పునరుద్ఘాటించారు. భారతదేశంలో మార్పునకు మహారాష్ట్ర నుంచే నాంది పలకాలని పిలుపునిచ్చారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తే 60 శాతం మందికి ఉపాధి లభిస్తుంది. సరిపడా సాగునీరు, విద్యుత్ ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం కావాలన్నారు. మహారాష్ట్ర బ్జడెట్ రూ. 10 లక్షల కోట్లకు చేరాలి. మధ్యప్రదేశ్‌లో కూడా బీఆర్ఎస్ రావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని కేసీఆర్ తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలోని అవినీతిని పారద్రోలాలా.. వద్దా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థను డిజిటలైజ్ చేసి అవినీతికి అడ్డుకట్ట వేశాం. తెలంగాణలో పండిన పంటంతా ప్రభుత్వమే కొంటోంది. పంట సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తున్నాం. ఉచిత విద్యుత్, ఉచిత నీరుతో తెలంగాణలో సాగును పండుగలా మార్చాం. ఇప్పుడు తెలంగాణ వరి ఉత్పత్తిలో పంజాబ్‌ను దాటేసింది. అంతేకాకుండా రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అమలు చేసి రైతులకు, వారి కుటుంబాలకు అండగా ఉంటున్నామని కేసీఆర్ వివరించారు. తెలంగాణలో ప్రతి ఇంటికీ నల్లా ద్వారా తాగునీరు అందిస్తున్నాం అని కేసీఆర్ తెలిపారు. తాగునీటి కోసం బిందెలు పట్టుకుని తిరిగే పరిస్థితి తెలంగాణలో ఎక్కడా లేదు. తెలంగాణ లాంటి చిన్న రాష్ట్రమే ఇన్ని సాధిస్తే.. మహారాష్ట్ర ఎందుకు సాధించదు..? తెలంగాణలా చేస్తే మహారాష్ట్ర దివాలా తీస్తుందని కొందరు మరాఠా నేతలు అంటున్నారు. తెలంగాణ తరహాలో చేస్తే మరాఠా నేతలు దివాలా తీస్తారు.. ప్రజలు దీపావళి జరుపుకుంటారు. రైతులు తలచుకుంటే ఏదైనా చేయగలరు. ఎలాంటి మార్పునైనా సాధించగలరు అని కేసీఆర్ పేర్కొన్నారు. మహారాష్ట్రలో తెలంగాణ నమూనా పాలన వచ్చే వరకు బీఆర్ఎస్ పోరాడుతుంది. మహారాష్ట్రలో అనేక మంది నేతలు బీఆర్ఎస్ వైపు చూసునారు. మహారాష్ట్రలో త్వరలోనే పరివర్తన వస్తుంది.. మిగతా 7లో..

## ప్రజానాడి





## ద్వితీయశ్రేణి నగరాలకు ఐటి విస్తరణ

- నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు
- సిద్దిపేట ఐటి టవర్ ప్రారంభించిన మంత్రులు





**సిద్దిపేట,జూన్15 :** ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీని విస్తరించి, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకుపోతున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అని మంత్రి కెటిఆర్ అన్నారు. అనేక జిల్లా కేంద్రాల్లో సకల వసతులతో ఐటీ టవర్లను నిర్మించి కంపెనీలను ఆహ్వానిస్తున్నదని, అందకు సానుకూలత రావడం నిరుద్యోగుకలు వరం అన్నారు. ఇందులో భాగంగా సిద్దిపేట పట్టణ శివారులోని నాగులబండ వద్ద రాజీవ్ రహదారిని ఆనుకొని నిర్మించిన ఐటీ టవర్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు.. ఐటీ శాఖమంత్రి కేటీఆర్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. కలలోనైనా సిద్దిపేటకు ఐటీ హబ్ వస్తుందని అనుకున్నామా..? రాష్ట్రమే రాకపోతే సిద్దిపేట జిల్లా అయ్యేదా..? సిద్దిపేటకు సీఎం కేసీఆర్ బలమైన పునాది వేశారు. తెలంగాణకు ఆయువుపట్టు సిద్దిపేట గడ్డ. ఐటీ టవర్ ప్రారంభంతో సిద్దిపేటలో 1500 మందికి ఉపాధి వచ్చింది. సిద్దిపేటకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాం. ఐటీ టవర్ ప్రారంభం రోజునే సంస్థలు వచ్చి మిగతా 7లో..

## ఏటా ఘనంగా బోనాల ఉత్సవాలు

ఏర్పాట్లపై మరోమారు సమీక్షించిన తలసాని



**హైదరాబాద్,జూన్15 :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ఘనంగా బోనాల ఉత్సవాల నిర్వహణ జరుగుతోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై గురువారం మహంకాళి ఆలయం వద్ద మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని తెలిపారు. లక్షలాదిగా వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో బోనాల ఉత్సవాలకు అరకొర ఏర్పాట్లు జరిగేవన్నారు. ప్రైవేట్ దేవాలయాలకు 15 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఏ రాష్ట్రంలో ప్రైవేట్ ఆలయాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం ఇవ్వడం లేదని మంత్రి పేర్కొన్నారు.

## కర్నాటక తరహాలో పేదలకు పథకాలు అమలు

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ఉమ్మడి ఆదిలాబాద్‌లో 8 స్థానాలు గెలుస్తాం
- పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్



**హైదరాబాద్,జూన్15 :** కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితేనే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. అధికారంలోకి రాగానే కర్ణాటకలోమాదిరి హామీలన్నీ కాంగ్రెస్ అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణలో కూడా మహిళలకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పిస్తామన్నారు. తమ పథకాలను కేసీఆర్ కాపీ కొట్టాలని చూసునారని.. అయినా తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను మిగతా 5లో..

# బిఆర్‌ఎస్‌లో ఐటి దాడుల ప్రకంపనలు

- లిక్కర్ స్కామ్ తరవాత సైలెన్స్
- మళ్లీ ఐటి దాడులతో హల్‌చల్
- రాజకీయంగా దెబ్బీసేందుకే అన్న అనుమానాలు




హైదరాబాద్,జూన్15(ప్రజామంటలు): ఐటి దాడులు మరోమారు బిఆర్‌ఎస్‌లో ప్రకంపనలు సృష్టిస్తు న్నాయి. గతంలోమంత్రి మల్లారెడ్డి ఇళ్లు, కార్యాలయాలపై జరిగిన ఐటీ దాడుల తర్వాత.. ఏం జరి గిందో కానీ.. కేంద్ర దర్యాప్తు సంస్థలు చాలా వరకూ సైలెంట్ అయ్యాయి. తెలంగాణలో పెద్దగా సోదాలు చేయలేదు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల జోలికి వెళ్లలేదు. నిజానికి మల్లారెడ్డి ఇళ్లు, కాలేజీలు, కార్యాలయాల్లో జరిపిన సోదాల్లో చాలా అక్రమాలు బయటపడ్డాయని.. మనీలాండరింగ్ జరిగిందని ఐటీ శాఖ ఈడీకి కూడా లేఖ రాసింది. కానీ ఈడీ ఇప్పటి వరకూ స్పందించలేదు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రాజీ కుదిరిందని అందుకే సైలెంట్ అయ్యారన్న ప్రచారం జరిగింది. కానీ హఠాత్తుగా ఇప్పుడు మళ్లీ కేంద్ర దర్యాప్తు సంస్థలు తెలంగాణలో దాడులకు దిగడంతో మళ్లీ ఏమయ్యిందన్న చర్చ సాగుతోంది. మొన్నటి వరకు కవిత లిక్కర్ స్కామ్ వ్యవహారాన్ని సీరియల్‌గా నడిపారు. అందులో ఇజమెంతో తెలియదు కానీ కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా మారింది. ఏమీ తేలలేదు..ఏమీ తేల్చలేదు. ఇదంత ఓ నెలరోజులుగా సైలెంట్ వ్యవహారంగా మారింది. తాజాగా ఐటీ దాడులు ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీపై జరిగాయి. వీరంతా కేసీఆర్‌కు నమ్మకస్తులు, సన్నిహితులు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి .. సీఎం కేసీఆర్ తరపున చాలా కార్యక్రమాలు చక్కబెడతారు. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అయినప్పటికీ ఆ నియోజకవర్గ బాధ్యత అంతా కొత్త ప్రభాకర్ రెడ్డి చూసుకుంటారు. ఇక షాపింగ్ మాల్స్ అధినేత, నాగర్ కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కూడా కేసీఆర్ ఆత్మీయులే. వీరిని టార్గెట్ చేసి ఐటీ దాడులు చేయడం అంటే.. బీజేపీ ఏదో పక్కా ప్లాన్ వేసిందన్న అభిప్రాయం బిఆర్ఎస్ నేతల్లో కనిపిస్తోంది. ఒకే సారి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎంపీపై ఐటీ దాడులు చేయడాన్ని యాధృచ్చికంగా జరిగిన అంశంగా కూడా బీఆర్ఎస్ నేతలు చూడలేకపోతు న్నా రు. బీజేపీ ఏదైనా రాష్ట్రంలో అడుగు పెట్టాలనుకుంటే ముందుగా త్రివిధ దళాలను పంపుతుందని చెబుతూంటారు. ఆ త్రివిద దళాలు ఐటీ, ఈడీ, సీబీఐ. పశ్చిమ బెంగాల్ లో గత ఎన్నికలకు ముందు తృణమూల్ కాంగ్రెస్ ను ఈ దర్యాప్తు సంస్థలు ఎలా ఉక్కిరిబిక్కిరి చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. దాదాపుగా సగం మంది తృణమూల్ నేతలు బీజేపీలో చేరిపోయారు. అయినప్పటికీ అక్కడ మమతా బెనర్జీనే విజయం సాధించారు.. తెలంగాణలోనూ కేసీఆర్ ను అలాగే ఉక్కిరిబిక్కిరి చేయాలనుకుంటున్నారని కొంత కాలంగా ప్రచారం జరుగు తోంది. కానీ అలాంటి దాడులు జరిగిన తర్వాత ఆగిపోయాయి. మళ్లీ ఇప్పుడు ప్రారంభమయ్యా యి. ఈ దాడులు ఇలాగే కొనసాగితే మాత్రం బీజేపీ బెంగాల్ ప్లాన్ అమలు చేస్తోందని అనుకోక తప్పదంటు న్నారు. గతంలో దర్యాప్తు సంస్థలు విరుచుకుపడుతున్న కేసీఆర్ బీజేపీపై యుద్ధం ప్రకటించారు. దేనికైనా సిద్ధమన్నారు. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్‌గా మార్చారు. అయితే తర్వాత కాస్త దూకుడు తగ్గించారు. బీజేపీపై దూకుడు తగ్గించడం వల్ల ప్రజల్లో ఇప్పటికే తప్పుడు సంకేతాలు వెళ్తున్నా యని.. ఇప్పుడు మళ్లీ యుద్ధం ప్రారంభిస్తే.. బీజేపీ విషయంలో రాజీ పడలేదని ప్రజలు నమ్ముతారని అనుకుంటు న్నారు. అయితే రాజకీయ వ్యూహాలను అమలు చేయడంలో కేసీఆర్ దిట్ట. రానున్న ఎన్నికలకు ముందు ఆయన ఎంతిటి ప్రభంజనాన్ని అయినా సృష్టించగల ధీరుడు. లిక్కర్ స్కామ్, ఐటి దాడులు, ఇడి దాఉలకు రాజకీయంగానే సమాధానం చెబుతారన్న విశ్వాసం కూడా ఉంది. మొత్తంగా ఎన్నికలకు ముందు ఇప్పుడు దాడులు కలవరచేవిగా ఉన్నాయి.

# పివి ఎక్స్‌ప్రెస్ హైవేపై ప్రమాదం

**వేగంగా వచ్చి డివైడర్‌ను ఢీకొన్న కారు**

**ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డ ఇద్దరు వ్యక్తులు**




రంగారెడ్డి,జూన్15 : పెను ప్రమాదాలు జరిగిన చోట కొన్ని అద్భుతాలు కూడా జరుగుతుం టాయి. ప్రమాదం ఎలా, ఎటువైపు నుంచి వస్తుందో ఎవరికీ తెలియదు. కొన్ని కొన్ని సార్లు పెద్ద ప్రమా దం నుంచి స్వల్పగాయాలతో బయటప డగా.. మరికొన్ని సార్లు చిన్న ప్రమాదంలో కూడా ప్రాణా లు కోల్పోయిన వారు చాలా మందే ఉన్నారు. ఇప్పుడు తాజాగా అతివేగంతో దూసుకొచ్చిన ఓ కారు బోల్తా పడినప్పటికీ అందులో ప్రయాణిస్తున్న వారు మాత్రం క్షేమంతో బయటపడ్డారు. కారు బోల్తా కొట్టిన విధానం.. కారు ధ్వంసమైన విధానం చూస్తే కచ్చితంగా ప్రాణాలతో ఉండరని అంతా అనుకుంటారు. అయితే అదృష్టవశాత్తు ఆ ఇద్దరు మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపై చోటు చేసుకుంది. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డైరీ ఫార్మ్ పిల్లర్ నెంబర్ 215 వద్ద ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. మెహదీపట్నం నుంచి ఆరాంఘర్ వైపు వస్తున్న కారు పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపై ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ఘటనలో కారులో ప్రయాణికుస్తున్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. కారు హైవేపై అడ్డంగా పడిపోవడంతో భారీగా ట్రాఫిక్ జాం అయింది. సమాచారం అందిన వెంటనే రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేసే పనిలో పడ్డారు. అయితే అతివేగం కారణంగానే కారు డివైడర్‌ను ఢీకొని పల్టీ కొట్టినట్లు ట్రాఫిక్ పోలీసులు అంచనా వేస్తున్నారు.

# పోటీ పరీక్షలకు అనుగుణంగా గ్రంధాలయాల అభివృద్ధి

**వికారాబాద్‌లో రీడింగ్ రూమ్‌ను ప్రారంభించిన మంత్రి సబిత**

వికారాబాద్,జూన్15 : గ్రంథాలయ శాఖలో ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ సంస్కరణలు తీసుకొచ్చారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పోటీ పరీక్షల అభ్యర్థులకు గ్రంథాలయాల్లో మెటీరియల్ అందుబాటులో ఉంచామని, డిమాండుకు అనుగుణంగా పస్తకాలను సిద్ధంగా ఉంచామని చెప్పారు. వికారాబాద్ జిల్లా గ్రంథాలయంలో నూతనంగా నిర్మించిన రీడింగ్ హాల్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా గ్రంథాలయంలో ఆధునిక సౌకర్యాలు కల్పిస్తూనే నూతనంగా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిస్ట్రిక్ట్ లైబ్రరీలను నిర్మించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో రీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. చిన్నారులు, యువత, సీనియర్ సిటిజన్‌ల కోసం గ్రంథాలయాల్లో పుస్తకాలు అందుబాటులో ఉంచనున్నామని తెలిపారు. రాష్ట్రంలోని అని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వేల రీడింగ్ కార్నర్లను ఏర్పాటు చేస్తున్నామని, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20 విద్యా దినోత్సవం సందర్భంగా వాటిని ప్రారంభిస్తామన్నారు.

# సిద్దిపేటలో పర్యటించిన మంత్రులు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

సిద్దిపేట,జూన్15 : మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ సిద్దిపేటలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పట్టణ శివారు ఇర్కోడ్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మోడ్రన్ స్లాటర్ హౌస్‌ను, అందులో ఏర్పాటు చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మహిళా ఉత్పత్తులు, ఇర్కోడ్ నాన్‌వెజ్ పచ్చళ్లు, పంచాయతీరాజ్ శాఖ సేంద్రియ ఎరువుల స్టాళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, తదితతలు పాల్గొన్నారు. అనంతరం సిద్దిపేట పట్టణంలో బీటీ, సీసీ రోడ్లకు, నర్సాపూర్ వద్ద గల కప్పలకుంట సుందరీకరణ పనులకు శకుస్థాపన చేశారు. ఆ తర్వాత నర్సాపూర్‌లో తాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేయనున్నారు. స్వచ్ఛ బడిని సందర్శించనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు సిద్దిపేట జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న నాగులబండ వద్ద నిర్మించిన ఐటీ టవర్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం జరిగే బహిరంగ సభలో మంత్రులు పాల్గొంటారు.

నీట్‌లో తక్కువ మార్కులు వేశారు

# ఓఎంఆర్ షీ ఆధారంగా ఆరోపించిన విద్యార్థి

హైదరాబాద్,జూన్15 : పోటీ పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించేందుకు రాత్రింబవళ్లు చదువుతూ ఎంతో శ్రమిస్తుంటారు. ర్యాంక్ కోసం ఎంతో కష్టపడి చదివి చివరకు ర్యాంక్ కొట్టకపోతే ఆ విద్యార్థుల పరిస్థితి ఎంతో దారుణంగా ఉంటుంది. అయితే మంచి మార్కులు వచ్చినప్పటికీ అధికారుల తప్పిదానికి తక్కువ మార్కులు వస్తే ఆ విద్యార్థి పరిస్థితిని ఊహించలేం. ఇలాంటి ఘటనే నీట్ పరీక్షల్లో చోటు చేసుకుంది. నీట్ అధికారుల తప్పిదం విద్యార్థులకు శాపంగా మారింది. నీట్ ఎగ్జామ్ రాసే సమయంలో ఒక నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతించకుండా గట్టి నిబంధనలు అధికారులు అమలు చేస్తుంటారు. అయితే మార్కులు ఇవ్వడంలో మాత్రం అధికారులు అన్యాయంగా ప్రవర్తించారు. రెండు రోజుల క్రితం వెలువడిన నీట్ పరీక్ష ఫలితాల్లో ఓ విద్యార్థికి అన్యాయం జరిగింది. పెద్ద అంబర్‌పేట్‌కు చెందిన బొమ్మిడిక శివప్రసాద్ రెడ్డి అనే విద్యార్థికి 462 మార్కులకు గాను అధికారులు 280 మార్కులను వేశారు. దీంతో సదరు విద్యార్థి మంచి మార్కులు రాకపోవడంతో ఆవేదన చెందాడు. అయితే నీట్ పరీక్షల్లో అన్నీ సమాధానాలు కరెక్ట్‌గా రాసానని భావించిన విద్యార్థి అనుమానంతో వెబ్‌సైట్ నుంచి ఓఎంఆర్ షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకుని కీ షీట్ చూడగా అసలు విషయం బయటపడింది. కీ షీట్ చెక్ చేసుకోగా.. తనకు 462 మార్కులు వచ్చినట్లు విద్యార్థి గుర్తించాడు. దీంతో ఎక్కువ మార్కులు వస్తే తక్కువ మార్కులు వేసి అధికారులు తనకు అన్యాయం చేశారని.. న్యాయం చేయాలంటూ విద్యార్థి డిమాండ్ చేస్తున్నాడు. విద్యార్థిది పేద రైతు కుటుంబం కావడంతో డబ్బులు కట్టలేక కష్టపడి చదివితే అన్యాయం జరిగిందంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.

# రైతులకు బేడీలు వేసి బుకాయింపులా?

**ప్రభుత్వ తీరును తప్పు పట్టిన మహేశ్ కుమార్ గౌడ్**

హైదరాబాద్,జూన్15 : బీఆర్ఎస్ నాయకులను కలవడానికి వెళ్తే బేడీలు వేస్తారా అంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భువనగిరి రైతులకు బేడీలు వేయడంపై మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... రైతుల చేతులకు బేడీలు వేసి వాళ్ళు రైతులే కాదని బుకాయిస్తారా అని నిలదీశారు. తెలంగాణలో రైతులకున్న కష్టాలు ఏ రాష్ట్రంలో లేవన్నారు. అప్పట్లో ఖమ్మం రైతులకు బేడీలు వేశారని.. ఇప్పుడు భువనగిరి రైతులకు బేడీలు వేశారన్నారు. రాష్ట్రంలో రైతులకు బేడీలు వేసేవాళ్ళు దేశంలో రైతు రాజ్యం తెస్తారా అని ప్రశ్నించారు. బంగారు తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు ఉంటాయా అంటూ నిలదీశారు. రైతుల భూములు కబ్జా చేసేవాళ్ళని అందలం ఎక్కిస్తూ ప్రశ్నించిన రైతులకు బేడీలా అంటూ మండిపడ్డారు. ధరణి పేరిట బీఆర్ఎస్ నేతలు భూముల కొల్లగొడుతున్నారని ఆరోపించారు. కొందరు కలెక్టర్లు ధరణి పేరుపై పేదల భూముల్లో స్కాం చేస్తున్నారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా జూలై 2న రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ జరుగుతుందన్నారు. యువతి యువకులు, విద్యార్థులు జూన్1 వరకు క్విజ్ కాంపిటీషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని మహేష్ కుమార్ పేర్కొన్నారు.

# వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోలేదు

**హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు**

హైదరాబాద్,జూన్15 : వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు వస్తున్న వార్తలపై తెలంగాణ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రావు గడల స్పందించారు.నా ఉద్యోగానికి నేను రిజైన్ చేయబోతున్నానని, వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నానని జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం అని ఆయన స్పష్టం చేశారు. నేను ఏ నిర్ణయం తీసుకున్నా తప్పకుండా మీకు తెలియజేస్తాను. కొత్తగూ డెంలో ప్రజలకు సేవ చేయడానికి నావంతు కృషి చేస్తున్నాను. రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ నాకు ఇచ్చిన బాధ్యతలు నెరవేర్చ డమే లక్ష్యంగా ప్రస్తుతం పనిచేస్తున్నాను అని డాక్టర్ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. అందరూ కోరుకుంటున్న ట్టుగా కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదేశిస్తే తప్పకుండా ఆయన ఆదేశాలని పాటిస్తాను. అప్పటివరకు దయ చేసి అసత్య ప్రచారాలు చేయొద్దని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నాను అని కోరారు.

# కోచింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

**నలుగురు విద్యార్థులకు గాయాలు**

న్యూఢిల్లీ,జూన్15 : దేశ రాజధానిలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఢిల్లీలోని ముఖర్జీ నగర్ ప్రాంతంలోని ఓ కోచింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం జరగడంతో మంటలు వ్యాపించాయి. ప్రాణాలతో బయటపడేందుకు కోచింగ్ సెంటర్ బిల్డింగ్ కిటికీల నుంచి విద్యార్థులు తాడు సాయంతో కిందికి దూకారు. ఈ ఘటనలో నలుగురు విద్యార్థులు గాయపడ్డారు. ఘటనా ప్రాంతానికి 11 అగ్నిమాపక యంత్రాలు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువస్తున్నాయని అధికారులు తెలిపారు. కోచింగ్ సెంటర్ నుంచి విద్యార్థులను బయటకు రప్పించామని ఢిల్లీ ఫైర్ సేఫ్టీ చీఫ్ వెల్లడించారు. కాగా, అగ్నిప్రమాదానికి కారణం ఏంటనేది ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో సహాయ కార్యక్రమాలను అధికారులు వేగవంతం చేశారు.

# కరోనాను మించిన వైరస్ మీరే

**మీ పాలన పోతేనే ప్రజలకు శాంతి**

**కెసిఆర్‌పై విమర్శలు గుప్పించిన షర్మిల**



హైదరాబాద్,జూన్15 : కరోనా కంటే మించిన వైరస్‌లు వస్తాయని జ్యోస్యం చెప్పే దొర.. తెలంగాణ సమాజాన్ని పట్టి పీడించే మీ కంటే పెద్ద వైరస్ ఏది రాదు లే !.అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వైఎస్సార్టీపీ అధినేత్రి షర్మిల విమర్శలు గుప్పించారు. ప్రతీ రోజు ఏదోఒక అంశంపై సీఎంను షర్మిల ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా... నిమ్స్ ఆస్పత్రి విస్తరణకు కేసీఆర్ శంకుస్థాపన చేయడంపై విమర్శలు గుప్పించారు. ' మీ దరిద్రపు పాలనే తెలంగాణ ప్రజలను పట్టి పీడించే అతి పెద్ద వైరస్. రాష్ట్ర ఖజానా ఖాళీ చెయ్యడానికే పుట్టిన మహమ్మారి మీ పాలన. ప్రజలను అప్పులపాలు చెయ్యడానికి పట్టుకున్న వైరస్ మీరు. కరోనాతో పోరాడి నిలిచామేమో కానీ.. బీఆర్ఎస్ వైరస్ కంట పడితే ఖేల్ ఖతం దుకాణం బంద్. ఇక రాష్ట్రంలో వైద్యాన్ని ఉద్ధరించినట్లు ఉద్దెర మాటలు చెప్పే దొర గారు.. నిమ్స్ విస్తరణకు కొబ్బరి కాయ కొట్టారు సరే.. గత శంకుస్థాపనల సంగతి ఏంటో జర చెప్పు సారు. అంటూ ప్రశ్నలు గుప్పించారు. 15 వందల కోట్లతో ఉస్మానియా దవాఖానకు కడతామని చెప్పిన ట్విన్ టవర్స్ ఎక్కడ..?. నగరం నలుమూలల నాలుగు పెద్దాసుపత్రులు ఎక్కడ..?. అక్కడ కార్పొరేట్ వైద్యం ఏమాయే.. ఎయిమ్స్‌ను మించిన ట్రీట్మెంట్ కనపడదాయే. కొబ్బరికాయ కొట్టి 14 నెలలైనా పునాదిరాయి పడక పాయె. దొర విలాసాలకు కొత్త సచివాలయం మీద పెట్టిన శ్రద్ధ ప్రజల ఆరోగ్యం మీద లేదు. కమీషన్లకు కాళేశ్వరం మీద పెట్టిన దృష్టి వైద్యాభివృద్ధి మీద లేదు. కొబ్బరికాయలు, శంకుస్థాపనలు ఇదే మీరు 10 ఏళ్లలో సాధించిన ఆరోగ్య తెలంగాణ. మీ మహమ్మారి పాలన అంతానికి ఇంజక్షన్ రెడీ అయ్యింది దొర గారు' అంటూ షర్మిల వ్యాఖ్యలు చేశారు.

# బిజెపి బండిని మార్చేది లేదు



**సోషల్ మీడియాలో కొందు అబద్దాల ప్రచారం**

**మీడియా సమావేశంలో ఖండించిన తరుణ్ చుగ్**

న్యూఢిల్లీ,జూన్15: 25న బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణలో పర్యటించ ను న్నా రని తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజ య్‌ని మార్చేది లేదని బీజేపీ జాతీయ నాయకత్వం స్పష్టత ఇచ్చిందన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్‌లో జరిగే భారీ బహిరంగ సభలో నడ్డా పాల్గొన నున్నారని తెలిపింది. అతి త్వరలో అమిత్ షా పర్యటన కూడా ఖరారు కానుందని వెల్లడించారు. వాయిదా పడిన పర్యటనను ఖమ్మంలోనే కొనసాగించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. నేతలం తా సమిష్టిగా కలిసి ఎన్నికల సమరంలో ఉంటారని తరుణ్ చుగ్ పేర్కొన్నారు. పార్టీలో ముఖ్య నేతలు అందరికీ కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. రాష్ట్ర నాయకత్వం సమిష్టిగానే పనిచేస్తుందని తరుణ్ చుగ్ వెల్లడించారు. బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేక సామాజిక మాధ్యమాల్లో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయన్నడం అభూత కల్పనగా కొట్టిపడేశారు. నితీష్ నేతృత్వంలో విపక్షాల భేటీకి కాంగ్రెస్‌తో పాటు తెలంగాణ సీఎం కేసీఆర్ కూడా హాజరవుతున్నారన్నారు. దీనికి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారన్నారు. పై స్థాయిలో అంతా కలిసి పని చేస్తారని.. రాష్ట్రానికి వచ్చేసరికి విమర్శలు చేసుకుంటారన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్‌ల సంస్కృతి ఇదేనన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు బీ టీంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందన్నారు. కొన్ని సందర్భాల్లో బీ టీంగా, కొన్నిసార్లు సి టీంలో కూడా కాంగ్రెస్ పార్టీనే పోటీ పడుతోందని తరుణ్ చుగ్ అన్నారు.

# గుజరాత్ తీరంలో బిపర్ జాయ్ బీభత్సం

- ఈదురుగాలులలతో కూడా వర్షబీభత్సం
- జామ్‌నగర్‌లో కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి
- ప్రజలను రక్షించేందుకు రంగంలోకి దిగిన ఎన్టీఆర్‌ఎఫ్ బృందాలు





అహ్మదాబాద్,జూన్15 : బిపర్ జాయ్ తుపాన్ గుజరాత్ తీరాన్ని వణికిస్తోంది. మరోవైపు అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్ జాయ్ తుపాను తీరం వైపు దూసుకొస్తోంది. గుజరాత్ తీర ప్రాంతాలకు చేరుకుంటున్న సమయంలో ఐదుగురి ప్రాణాలను బలి తీసుకుంది. జామ్‌నగర్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో 5గురు ప్రాణాలు కోల్పోయినట్టు ఎన్‌డిఆర్‌ఎఫ్ వెల్లడించింది. ప్రజల ప్రాణాలను కాపాడటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ టీమ్స్‌తో పాటు ప్రత్యేకంగా 18 బృందాలను సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. 'తుపాను తాకిడికి కొండ చరియలు విరిగి పడ్డాయి. జామ్‌నగర్‌లో ఇప్పటికే కొన్ని ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. నార్త్,సౌత్ ఏరియాల్లో టీమ్స్ రెడీగా ఉన్నాయి. రాజ్‌కోట్‌లో 2 టీమ్స్, జామ్‌నగర్‌లో ఓ టీమ్ సిద్ధంగా ఉంది. వీటితో పాటు 4-5 రిజర్వ్ టీమ్స్‌ని ఏర్పాటు చేశాం. ఇళ్లు ధ్వంసం కాకుండా చూడడమే మా ముందున్న అతి పెద్ద సవాలు. అలలు 3-6 మీటర్ల ఎత్తులో ఎగిసిపడే ప్రమాదముంది. వీలైనంత త్వరగా పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఎన్డీఆర్‌ఎఫ్ వెల్లడించింది.సాయంత్రం 4 నుంచి 8 గంటల మధ్య పాకిస్థాన్ తీరం సమీపంలోని కచ్‌లో ఉన్న పోర్టు వద్ద అది కేంద్రీకృతమవుతుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం గుజరాత్ తీరానికి 200 కిలోమీటర్ల దూరంలో బిపర్‌జాయ్ తుపాను పయణిస్తున్నదని తెలిపింది.దీంతో గుజరాత్ తీర ప్రాంతాలు అల్లకల్లోలంగా మారాయి. తుపాను ప్రభావంతో గుజరాత్ తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ తుపాను భారీ విధ్వంసం సృష్టించనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే 70 గ్రామాలకు చెందిన 75 వేల మంది ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. త్రివిధ దళాలు సహా ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను మోహరించారు.తుపాన్ తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని ఎన్డీఆర్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ నిఖిల్ ముధోల్కర్ విజ్ఞప్తి చేశారు. బిపర్ జాయ్ తుపాన్ ప్రభావంతో ప్రస్తుతం తీర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని చెప్పారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి సమీక్షిస్తున్నామని, ఆయా ప్రాంతాల్లో సైనిక బలగాలను మోహరించామని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు భారీ షిప్స్‌ని పంపించింది. కొందరు గర్భిణిల పరిస్థితి విషమంగా ఉండటం వల్ల ఆసుపత్రులకు తరలించారు. దాదాపు 15 ప్రాంతాల్లో రిజర్వ్ టీమ్‌లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ సంస్థలు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయి. 25 ఏళ్ల తర్వాత గుజరాత్ తీరాన్ని దాటబోతున్న తొలి తుపాను బిపర్జోయ్. గుజరాత్ తర్వాత రాజస్థాన్‌కు చేరుకునే అవకాశం కూడా ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ తుఫాను గత 10 సంవత్సరాల్లో తుపానుల రికార్డును బద్దలు కొట్టనుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. బిపర్జోయ్ తుపాను వల్ల ఇప్పటి వరకు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది అరేబియా సముద్రంలో ఏర్పడిన తొలి తుపాను బిపర్జోయ్.. వేగంగా తీవ్ర తుపానుగా మారింది. జూన్ 16న రాజస్థాన్ చేరుకునే అవకాశం ఉంది. ఐఎండీ ప్రకారం గరిష్ట గాలి వేగం 125 - 135 కిలోమీటర్ల వేగం నుంచి 150 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రాణనష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడుతున్నాయి.

# రెండోరోజూ కొనసాగిన ఐటి సోదాలు

**ఐటి అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే మర్రి**

**వ్యాపారాలు చేసుకోకూడదా అని ఎదురుప్రశ్న**

**లెక్కల్లో తేడావుంటే టాక్స్ కట్టించుకోవాలని సూచన**




హైదరాబాద్,జూన్15 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కంపెనీలు, షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో రెండో రోజు ఐటీ అధికారులు సోదాలు కొనసాగాయి. ఈ సందర్భంగా మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యాపారం చేస్తున్నప్పుడు ఐటి వాళ్ళు వస్తారు... చెక్ చేసుకుంటారని అన్నారు. మేము చెప్పేది చెబుతాం వాళ్ళు అడిగేది అడుగు తారు.. నా లెక్కలు క్లియర్ గా ఉన్నాయి కడిగిన ముత్యం లా వస్తాం అని చెప్పుకొచ్చారు. ఐటీ సోదాలు ఎన్ని రోజులు జరిగినా సహకరిస్తామన్నారు. మోదీ ది కొత్త రాజ్యాంగామా..? తాము వ్యాపారం చేయొద్దా అని ప్రశ్నించారు. భూములు కొనడం, అమ్మడం కూడా తప్పా అని ప్రశ్నించారు. ఐటి అధికారులు తనకు అవార్డ్ ఇచ్చి వెళ్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు రూ.150 కోట్ల వరకు ట్యాక్స్ కట్టినట్లు చెప్పారు. మా ఉద్యోగులను ఐటీ అధికారులు కొడుతున్నారని తెలుస్తోందన్నారు. తిరిగి దాడి చేయటం మాకు తెలుసు.. వాళ్ళ ప్రవర్తన మితి మీరితే మాకు కూడా తిరగబడడం తెలుసు. లెక్కల్లో తేడాలు ఉంటే డబ్బులు కట్టించుకోవాలని అన్నారు. పూర్తి వివరాలతో మీడియా ముందుకు వస్తానని మర్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. కాగా... రెండో రోజు కూడా మర్రి జనార్ధన్ రెడ్డికి చెందిన జేసీ బ్రదర్స్ షోరూమ్స్‌తో పాటు అమీర్‌పేట్‌లోని కార్పొరేట్ ఆఫీసులో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. జేసీ స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, జేసీ బ్రదర్స్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మర్రి ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పేర్లతో మర్రి పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మర్రి జనార్ధన్ రెడ్డికి చెందిన కొత్తూరు పైపుల కంపెనీలోనూ ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. అటు భువనగిరి ఎమ్మెల్యే ÷ళ్ళై శేఖర్ రెడ్డి, ఎంపీ ప్రభాకర్ రెడ్డి నివాసాల్లోనూ ఐటీ అధికారులు తనిఖీలు చేశారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు ముగిశాయి. నిన్న ఉదయం నుంచి ఇప్పటి వరకు ఐటీ సోదాలు కొనసాగాయి. చివరకు ఎంపీకి నోటీసులు ఇచ్చి ఐటీ అధికారులు వెళ్లిపోయారు. అవసరం ఉన్నప్పుడు విచారణకు సహకరించాలని నోటీసుల్లో పేర్కొన్న ఐటీ అధికారులు.

## బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు రొద్ద వెంకటరాజు అనారోగ్యంతో మృతి



చిల్పూర్ జూన్ 15 (ప్రజామంటలు): మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు రొద్ద వెంకటరాజు అనారోగ్యంతో మృతి చెందగా పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి పార్టీ పరంగా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి 5000 రుపాయలు ఆర్థిక సహాయం చేసిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. వీరితో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవేలి క్రిష్ణ రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, నియోజకవర్గ కోఆర్డినేటర్ మనోజ్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రంగు రమేష్, మార్కెట్ డైరెక్టర్ రంగు హరీష్, గ్రామ శాఖ అధ్యక్షులు కొమురయ్య, నాయకులు ఉడుత వెంకన్న, మారబోయిన ఎల్లయ్య, కనకయ్య, శ్రీను మరియు పలు గ్రామాల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కుల, ఆదాయ ధృవీకరణ పత్రముల జారీకై కాంగ్రెస్ నాయకుల వినతి



ధర్మపురి జూన్ 15 (ప్రజామంటలు): దరఖాస్తు చేసిన వెంటనే బిసిలకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రములను వెంటనే జారీచేయాలని తహసిదార్ కు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. బిసి లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష ఇస్తున్నామని ప్రకటిందీనికి ఈనెల 30వ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించారు. ఆయా కులాలకు చెందిన యువతి, యువకులు సర్టిఫికెట్స్ కొరకు తహసిల్దార్ కార్యాలయాలలో అర్జీ పెట్టుకున్నపటికి, ధృవీకరణ పత్రములు జారీ చేయుటంలో ఆలస్యం జరుగుతున్నదని సత్వరమే కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని మండల కాంగ్రెస్అధ్యక్షులుసంగణభట్లదినేష్నేతృత్వంలో తహశీల్దార్కు వినతిపత్రం అందించారు.

## గొల్లపల్లెలో పల్లె ప్రగతి కార్యక్రమం



జగిత్యాల రూరల్ జూన్ 15 (ప్రజామంటలు): మండల గొల్లపల్లె గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, 5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి,గ్రామ సపాయి కార్మికుడు రౌట్ల లక్ష్మన్ ను సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. అంతకుముందు గ్రామంలో సారగమ్మ దేవత ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే, జెడ్పీ ఛైర్మెన్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రకాశ్, ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, పాక్స్ చైర్మెన్ మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ మమత, ఉప సర్పంచ్ తిరుపతి, జెడ్పీ సీఈఓ రామాంజనేయులు, ఎంపిడిఓ రాజేశ్వరి, ఎమ్మార్వో నవీన్, ఎంపీవో రవి బాబు, డిఈ మిలింధ్, ఏఈ రాజ మల్లయ్య, సర్పంచులు బుర్ర ప్రవీణ్, సరోజన మల్లారెడ్డి, సదాశివ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, శ్రీకాంత్, ప్రవీణ్, మల్లారెడ్డి, రాజు, యాదవ సంఘం అధ్యక్షులు గంగ మల్లయ్య, గంగ నీలయ్య, నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జగిత్యాలకు చెందిన బాలకృష్ణకు గవర్నర్ చే సన్మానం



జగిత్యాల జూన్ 15 (ప్రజామంటలు): ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని, జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన తుమ్మనపల్లి బాలకృష్ణ అత్యధికంగా జగిత్యాల ప్రాంతం లో 67 సార్లు చేసిన సందర్భంగా రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ తమిళిసై సౌందర రాజన్ హైదరాబాదులోని రాజభవన్ లో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో బాలకృష్ణ తో పాటు పలువురు రక్తదాతలను సన్మానించారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళసై బాలకృష్ణను అభినందిస్తూ... రక్తదానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని 67 సార్లు అధిక సంఖ్యలో రక్తదానం చేసిన సందర్భంలో అభినందనలు తెలిపి, ప్రశంసా పత్రాన్ని మెమెంటోను ఈ సందర్భంగా ఆమె అందజేశారు.

## తక్కలపల్లి, అనంతారం గ్రామాలలో పోచమ్మ బోనాలు

### పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల రూరల్ జూన్ 15 (ప్రజామంటలు): మండల తక్కలపల్లి, అనంతారం గ్రామాలలో పోచమ్మ బోనాలు పండుగ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతారం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే కృషితో పోచమ్మ భక్తుల సౌకర్యార్థం 2 లక్షలతో నిర్మించిన కల్వర్టు ని గ్రామ నాయకులతో కలిసి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరిశీలించారు.

# యమునికి భరణీ నక్షత్ర పూజలు

### రామ కిష్టయ్య సంగన భట్ల



ధర్మపురి క్షేత్ర దేవస్థాన అంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో గురు వారం భరణీ నక్షత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్రంలోని యమ ధర్మరాజు మందిరం, విశేష ప్రాధాన్యతను సంతరించు కుంది. భారతావని లోనే అరుదుగా, అపు రూపంగా, క్షేత్రంలో వెలసిన "యమ ధర్మరాజును దర్శిస్తే", "యమపురి" ఉండబోదని ప్రతీతి. ధర్మ పురిలో దక్షిణ వాహినిగా ఉన్న గౌతమి యందు దక్షిణాభిముఖులై, స్నానాలు ఆచరిస్తే నరసింహుని దర్శిస్తే, నరక బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. యమ ధర్మరాజును దర్శించే భక్తుల సంఖ్య, నానాటికీ అధికమ వుతున్నది. ఇటీవల సంభవిస్తున్న అనూహ్య ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా, అకాల మృత్యు నివారణకై అధర్వణ వేదంలో పేర్కొనబడిన "ఆయుష్య సూక్తం" ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే భరణి నక్షత్రం, చతుర్దశి తదితర ప్రత్యేక దినాల సంధర్భంగా, అభిషేకం, ఆయుష్య సూక్తం, యమ సూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్తం, జ్వర హర స్తోత్ర పఠనాలు, రోగ నివారణ సూక్తాలు పూజలు, యమాష్ట కాది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురు వారం యమ ధర్మరాజుకు విశేష అర్చనలు, పూజాదులు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి, ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్న హరిహర క్షేత్రమైన ధర్మపురిలోని, సమస్త భారతావని లోనే అపురూపంగా వెలసిన, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో భరణీ నక్షత్రంతో కూడిన సందర్భంగా మహా సంకల్ప యుక్త అభిషేకం, ఆయుష్య సూక్తం, యమసూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్త పఠనాది ప్రత్యేక పూజాది కాలను, అనంతరం జ్వరహర స్తోత్రము రోగ నివారణ సూక్తములచే పంచామృత అభిషేక యమాష్టక పఠనం, హారతి మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వితరణాది ప్రత్యేక కార్యక్రమాలను దేవస్థానం పక్షాన నిర్వహించారు. దేవస్థానం ఏసీఈఓ సంకటాల శ్రీనివాస్ దర్శకత్వంలో సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పర్యవేక్షణలో వేదపండితులు ముత్యాల శర్మ పునరుద్ధరణ కమిటి సభ్యులు ఇనగంటి రమ వెంకటేశ్వరరావు, వేముల నరేష్, అక్కనపల్లి సురేందర్, జైన రాజమౌళి, స్థంభంకాడి మహేష్, చుక్క రవి అర్చకులు నేరెళ్ల సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్, బొజ్జ సంతోష్ కుమార్ , సంపత్ కుమార్, రాజగోపాల్ మరియు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. అకాల మృత్యు బాధ రాహిత్యానికి, దీర్ఘ ఆయువుకై ప్రత్యేకంగా గోత్ర నామములతో ఆయుష్య సూక్త యుక్త పూజలను నిర్వహించారు.

## ముగ్గురు పిల్లల తండ్రికి ఉప సర్పంచ్ పదవి!?

- అవినీతి అధికారుల బాగోతం...? బట్టబయలు
- కులబాంధవుడని పదవి అంటగట్టిన సర్పంచ్...? సర్పంచ్ భర్త...?
- పదవి నుండి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- వార్డు సభ్యుడు పదవిని కూడా రద్దు చేయాలని ఎంపివో కు ఫిర్యాదు



బుగ్గారం జూన్ 15 (ప్రజామంటలు): అవినీతి అధికారుల బాగోతమో...? సర్పంచ్ కి దగ్గరి బంధువైన కులబాంధవుడు అయినందుకో...?? కానీ ముగ్గురు పిల్లల తండ్రికి ఉప సర్పంచ్ పదవిని అయితే అలంకరించారు. జగిత్యాల జిల్లాలో నూతన మండల కేంద్రమైన బుగ్గారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పదవికి ఈ మధ్య కాలంలో ""ఉప ఎన్నిక"" జరిగింది. ఈ ఉప ఎన్నికలో ముగ్గురు పిల్లలు కలిగి ఉన్న నగునూరి రామకృష్ణ గౌడ్ అనే వార్డ్ సభ్యుడిని నియామకం చేశారు. చట్టపరంగా ముగ్గురు పిల్లలు కలిగిన వ్యక్తికి ఎన్నికల్లో పోటీ చేసే అర్హత గానీ, పదవుల్లో కొనసాగే అర్హత గానీ లేదు. అయినా.... విషయం తెలిసిన అధికారులే ఈ ఎన్నిక జరిపించడం శోచణీయం. ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిస్తే వెంటనే తగు విచారణ జరిపి పదవి నుండి తొలగించి, చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాల్సిన అధికారులే ఇలా చేయడం అనేక విమర్శలకు తావిస్తోంది. తెలిసిన అధికారులే అవి ఏవీ కూడా పట్టించుకోకుండా, చట్టాలను కూడా ఉల్లంగించి ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిసి కూడా అధికారులు ఆయననే ఉప సర్పంచ్ గా ఎన్నుకోవడం గమనార్హం. కాగా ఉప సర్పంచ్ పదవిని చేపట్టిన నగునూరి రామకృష్ణ గౌడ్ స్థానిక సర్పంచ్ మూల సుమలత - శ్రీనివాస్ గౌడ్ లకు సమీప భంధువు, కుల బాంధవుడు కావడం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే బుగ్గారం గ్రామపంచా యతీలో అతిభారీగా కోటికి పైగా నిధుల దుర్వినియోగం జరిగిందనే చరిత్ర లోకాయుక్త న్యాయస్థానం వరకు వెళ్లి విచారణ కొనసాగుతున్న విషయం కూడా అందరికీ తెలిసిందే. పేరుకుపోయిన అవినీతి వల్ల స్థానిక అధికారులు, ఉన్నతాధికారులు కూడా చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల గ్రామస్థులు మండి పడుతున్నారు. ఉన్నత స్థాయి రాజకీయ నాయకుల జోక్యం వల్లనే బుగ్గారం గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం పై చట్టపరమైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు కూడా ప్రజల నుండి అనేకంగా వినిపిస్తున్నాయి. బహిరంగంగా చర్చలు కూడా జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బుగ్గారం జిపి లెక్కలు న్యాయంగా వెలికితీసి ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా చూసి, దుర్వినియోగం అయిన మొత్తం సొమ్ము రికవరీ చేసి చట్టపరంగా బాధ్యులందరిపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని బుగ్గారం గ్రామస్థులు కోరుతున్నారు. బుగ్గారం ఉప సర్పంచ్ ని పదవి నుండి తొలగించాలి. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. వార్డ్ మెంబర్ పదవిని కూడా రద్దు చేయాలి.

**ఎంపివోకు తె.జ.స. జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఫిర్యాదు**

బుగ్గారం గ్రామపంచాయతీకి ఉపఎన్నిక ద్వారా నియమించిన ఉపసర్పంచ్ నగునూరి రామకృష్ణ గౌడ్ ను ముగ్గురు పిల్లలు కలిగి ఉన్నందున వెంటనే పదవి నుండి తొలగించాలని మండల పంచాయతీ అధికారికి తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి గురువారం పిర్యాదు చేశారు. అతన్ని వార్డ్ మెంబర్ పదవి నుండి కూడా తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పిర్యాదు లో పేర్కొన్నారు. అలాగే విషయం తెలిసి కూడా చట్ట విరుద్ధంగా, నిబంధనలను తుంగలో త్రొక్కి ముగ్గురు పిల్లల తండ్రికి పదవీ బాధ్యతలు అప్పగించిన అధికారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నతాధికారులను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలో స్వయంగా జిల్లా కలెక్టర్ కు కూడా కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు చుక్క గంగారెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. గురువారం మండల పంచాయతీ అధికారికి చేసిన పిర్యాదు ప్రతిని వాట్సాప్ ద్వారా జిల్లా కలెక్టర్ కు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కు పంపినట్లు వివరించారు. బుగ్గారం జిపిలో జరిగిన నిధుల దుర్వినియోగం విషయంలో కూడా జగిత్యాల జిల్లా ఉన్నతాధికారులు పారదర్శకంగా వ్యవహరించడం లేదని చుక్క గంగారెడ్డి ఆరోపించారు. కోటికి పైగా నిధుల దుర్వినియోగం జరిగినట్లు అధికారుల దృష్టికి వచ్చినా, అధికారులకు ఆధారాలు కూడా లభించినా వాటిని ఉన్నతాధికారులు కప్పి పుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా నిధుల దుర్వినియోగంపై చివరి ఫలితం వచ్చేదాకా తన న్యాయ పోరాటాన్ని మాత్రం ఆపేది లేదని స్పష్టం చేసారు.

## కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ కార్యకర్తల సమావేశం



కరీంనగర్ జూన్ 15 (ప్రజామంటలు): జిల్లా ఎన్ఎస్‌యూఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బల్మూర్ వెంకట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... హైదరాబాద్ యూత్ డెకరేషన్ అనుసరించి, టిపిసిసి ప్రతిష్టాత్మకంగా చేపడుతు న్నటువంటి రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ లో ప్రతి ఒక్క కార్యకర్త ఆన్లైన్ రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్లో భాగస్వాములు అయిపోయి ప్రతి ఒక్క విద్యార్థులను మరియు యువకులు అందరినీ కూడా ఆన్లైన్ రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్లో చేర్పించవలసిందిగా కోరారు. గెలుపొందిన వారికి బహుమతు లభిస్తాయి అని అలాగే ప్రతి ఒక్క నియోజకవర్గంలో కూడా ప్రథమ స్థానంలో నిలిచిన మహిళకు ఎలక్ట్రానిక్ బైక్ బహుమతిగా ఇవ్వబడుతుందని అన్నారు. అత్యధికంగా కరీంనగర్ జిల్లా నుంచి నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థుల్లో యువకులు ఉన్నటువంటి మేధోశక్తి బయటికి వస్తుందని తెలపడం జరిగింది బాధ్యతగా వ్యవహరించిన కార్యకర్తలు అందరికి కూడా మంచి పదవులు లభిస్తాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వివరించి వ్యవహరించి ఆన్లైన్ రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్లో చేర్పించాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ప్రతి ఒక్క కార్యకర్తలు అందరికీ నేను అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత జిల్లా అధ్యక్షులు మునిగంటి అనిల్ వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ ఇన్చార్జీలు అఖిలేష్ యాదవ్ ఫిరోజి మరియు జిల్లా ఇన్చార్జ్ థామస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొన్న జీవన్ బొంకూరి అవినాష్, జిల్లా సెక్రటరీ జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్, దేశరాజు అనిల్, రాపోలు అనిల్, రాంప్రసాద్ కార్యకర్తలు పాల్గొనడం జరిగిందిన్నారు.

## నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె

### పార్టీ జెండాను ఎగురవేసిన జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి



ధర్మపురి జూన్ 15 (ప్రజామంటలు): మండలం జైన గ్రామంలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెను గురువారం జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (మాజి జెడ్పీ చైర్మన్) ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఇతర పార్టీ నాయకులను ఏ విధంగా వారి పార్టీలోకి తీసుకురావాలనే ఆలోచనే తప్ప అభివృద్ధి గురించి ఎటువంటి ఆలోచన లేదని,మాజి మంత్రివర్యులు స్వర్గీయ రత్నాకర్ రావు గారు చేసిన అభివృద్దే ధర్మపురిలో కనిపిస్తుంది తప్ప మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురికి చేసిన అభివృద్ధి ఏమి లేదని, ప్రజలకు ఏం చేసారని దశాబ్ది ఉత్సవాలు అంటు సంబరాలు చేసుకుంటున్నారని, ధర్మపురిలో ఎంత మంది పేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు, మూడు ఎకరాల భూమి, దళిత బంధు ఇచ్చారో మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పాలని, రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఎటువంటి శ్రద్ధ లేదని, ఇప్పటివరకు ఇరవై శాతం కూడా రైతులకు అమ్మిన వడ్లకు సంబందించిన డబ్బులు జమ కాలేదని,ప్రతి గ్రామ గ్రామాన ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, బ్లాక్ కాంగ్రెస్ 1 జైన ఎంపిటిసి కుంట సుధాకర్, ఎల్.డి.ఎం. ఇంఛార్జి శ్రీకాంత్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహ రాజు ప్రసాద్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందెని మొగిలి, తిరుపతి, మల్లయ్య, మధుకర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, శంకర్, సాయి, కార్తీక్, రాజన్న, వెంకటేష్ చిలుముల లక్ష్మణ్, మహేందర్, గణేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవల్లో పల్లె ప్రగతి దినోత్సవం

### మన తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శం

### కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



మల్లాపూర్ జూన్ 15 (ప్రజామంటలు): మల్లాపూర్ మండల కేంద్రంలో సిర్పూర్ గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణలోని గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం చేపట్టిన 'పల్లె ప్రగతి' కార్యక్రమం గ్రామాల రూపురేఖలనే మార్చివేసిందని కొనియాడారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని, నేడు తెలంగాణ పల్లెలు మౌలిక వసతులతో, పరిశుభ్రతతో, పచ్చదనంతో ఆహ్లాదకరంగా మారి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు అనంతరం నూతనంగా మంజూరైనా కల్యాణ లక్ష్మి, షాధిముభారక్ చెక్కులు మంజూరు కాగా 60 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్ , ఎంపీపీ కాటిపెల్లి సరోజన ఆది రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాగేష్, ఎంపిటిసి రామ్ రెడ్డి, సర్పంచ్ గోవింద్ నాయక్, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సామాజిక వర్గాల్లో అందరికి న్యాయం చేయాలి

### బీజేపీ నాయకులు సురభి నవీన్ కుమార్ డిమాండ్




కోరుట్ల టౌన్ జూన్ 15 (ప్రజామంటలు): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కుల వృత్తుల వారికి లక్ష రూపాయల పథకం బీసీ సామాజిక వర్గాల్లోని కొన్ని కుల వృత్తుల వారికే ఇవ్వడం సరికాదని ఒకే వర్గంలో ఉన్న వారిని ఇలా వేరువేరుగా చూడడం సమంజసం కాదని బీజేపీ రాష్ట్ర నాయకులు సురభి నవీన్ కుమార్ దుయ్య బట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ప్రభుత్వ సహాయం బీ.సీ. ల్లోని అన్ని వర్గాల వారికి వర్తింప చేయాలని అన్నారు. నిజానికి బీసీ సామాజిక వర్గాల్లో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులు, పద్మశాలీలు, మున్నూరు కాపు లను, గౌడ బాంధవులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించి కేవలం ఈ పథకం ఎన్నికల్లో ఓట్లు దండు కోవడానికి ప్రవేశపెట్టినట్టుగా ఉన్నదని నిజంగా ప్రభుత్వానికి కుల వృత్తుల వారికి న్యాయం చేయాలని చిత్త శుద్ధి ఉంటే వెంటనే బీసీ కులాల్లోని అన్ని కుల వృత్తుల వర్గాల వారికి ఈ పథకాన్ని వర్తింప చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసరి నర్సయ్య, ఎర్ర రాజేందర్, తిరుమల వాసు, టీవీ శేఖర్, పోతుగంటి శ్రీను, గిన్నెల అశోక్, సోరుపాక రమేష్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్కరాజుపల్లిలో పల్లె ప్రగతి



తరిగొప్పుల జూన్ 15 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా పల్లె ప్రగతి దినోత్సవం ను పురస్కరించుకుని అక్కరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ వీరేందర్ అధ్యక్షతన గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామ సిబ్బంది కి ఉత్తమ సేవా కారోబర్, అక్తర్, ఇతర సిబ్బందికి అవార్డులు అందజేశారు. గ్రామ సిబ్బంది డ్రెస్ బూట్లు హెల్మెట్ గ్లోవ్స్ లు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.




జగిత్యాల జిల్లా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రమణ మూర్తి

# సిఎం నితీశ్ వైపు దూసుకు వచ్చిన బైకర్

## తృటిలో తప్పించుకున్న నితీశ్ కుమార్

పాట్నా,జూన్15 : బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ భద్రతలో భారీ వైఫల్యం చోటు చేసుకుంది. సీఎం నితీశ్ తన ఇంటి నుంచి బైటకు వచ్చిన సమయంలో ఓ బైక్ నితీశ్ వైపుకు దూసుకొచ్చింది. భద్రతా వలయాన్ని దాటుకుని సీఎంకు అత్యంత సమీపానికి వచ్చింది. దీంతో అప్రమత్తమైన సీఎం వెంటనే ఫుట్ పాత్ పైకి దూకేశారు. గురువారం ఉదయం మార్నింగ్ వాక్ కు వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే బైకర్ను పట్టుకున్నారు. విషయం తెలుసుకున్న స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ కమాండెంట్, పాట్నా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్.. సీఎం నివాసానికి చేరుకున్నారు. ఘటనపై విచారణ చేపట్టారు.

# 22న అమరవీరుల స్మారకం ప్రారంభం

## సిఎస్, డిజిపిలతో కలసి పనులు పరిశీలించిన వేముల



హైదరాబాద్,జూన్15 :ఈ నెల 22న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా అమర వీరుల స్మారక స్థూపం ప్రారంభించనున్నారు. దీంతో ఇక్కడ జరుగుతున్న పనులను రోడ్లు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వగురువారం ఈ రోజు పరిశీలించారు. అమరవీరుల స్మారకం నిర్మాణం పనులను పర్యవేక్షిస్తూ పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి వేముల ఆదేశించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లతో పాటు తాత్కాలిక రూట్ మ్యాప్‌పై మంత్రి ఉన్నతాధికారులతో చర్చించారు. సచివాలయ ప్రాంగణంలో మాత్రమే అన్ని వాహనాలకు పార్కింగ్ ఉండేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఐదు వేల మందికి పైగా జానపద కళాకారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. సీటింగ్ ఏర్పాట్లు, బందోబస్తు ప్రణాళిక తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. జీఏడీ కార్యదర్శి శేషాద్రి, ఆర్అండ్‌బీ కార్యదర్శి శ్రీనివాసరాజు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్ రెడ్డి, సాంస్కృతిక శాఖ సంచాలకులు హరికృష్ణ, ఈఎన్‌సీ ఆర్ అండ్ బీ గణపతిరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతితో మారిన గ్రామాల రూపురేఖలు

## దగాపడ్డ పల్లె.. నేడు దర్జాగా

## కాలర్ ఎగరేస్తోంది

## రాష్ట్ర మంత్రి కేటీఆర్ ట్వీట్



హైదరాబాద్,జూన్15 : తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయి. పంచాయతీలకు ప్రతినెల నిధులు మంజూరు చేయడం, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో దశాబ్దాల పాటు దగాపడ్డ పల్లె.. నేడు దర్జాగా కాలర్ ఎగరేస్తోందని రాష్ట్ర మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. దేశ వ్యాప్తంగా పంచాయతీలకు కేంద్రం ప్రకటిస్తున్న అవార్డుల్లో మన తెలంగాణ ప్లలెలు అగ్రభాగాన నిలుస్తున్నాయి. ఇప్పటికే అనేక అవార్డులను తెలంగాణ గ్రామాలు అందుకుని, ఇతర రాష్ట్రాల్లోని పల్లెలకు ఆదర్శంగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్రావతతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా పల్లె ప్రగతి దినోత్సవం నిర్వహించారు. పల్లె ప్రగతి దినోత్సవం నేపథ్యంలో తెలంగాణ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రాష్ట్ర మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. ఉద్యమ నినాదాలను నిజం చేయడమే కాదు.. జాతిపిత మహాత్ముడు కన్నకలల్ని సీఎం కేసీఆర్ సాకారం చేశారని తెలిపారు. పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలన్న.. మహాత్మా గాంధీ ఆశయమే స్ఫూర్తిగా.. సీఎం గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారు. ప్లలె ప్రగతికి ప్రాణం పోశారని కేటీఆర్ కొనియాడారు. నాడు.. దశాబ్దాల పాటు దగాపడ్డ ప్లలె.. నేడు.. దర్జాగా కాలర్ ఎగరేస్తోంది అని అభిప్రాయపడ్డారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ఊరు.. ఇవాళ సకల సౌకర్యాలతో వెలిగిపోతోందని ప్రశంసించారు. సీఎం కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లె సీమ.. ప్రగతిసీమగా మారిందని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# నాగ్‌పూర్‌లో బిఆర్ఎస్ కార్యాలయం

## పార్టీ జెండా ఆవిష్కరించిన సిఎం కెసిఆర్

నాగ్‌పూర్,జూన్15: మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ జెండాను కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి పార్టీ ఆఫీసులోకి ప్రవేశించారు. కార్యాలయంలో లోపల నిర్వహించిన అమ్మవారి పూజలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను వేద పండితులు ఆశీర్వదించారు. అనంతరం నాగ్‌పూర్ జిల్లా అధ్యక్షుడు జ్ఞానేష్ వాకోడ్కర్‌ను కుర్చీలో కూర్చోబెట్టారు కేసీఆర్. పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీలు కేశవరావు, సంతోష్ కుమార్, బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దానం నాగేందర్, ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధుల, మహారాష్టకు చెందిన బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. నాగ్‌పూర్ పట్టణమంతా బీఆర్ఎస్ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు, జెండాలతో నిండిపోయింది. ఎక్కడ చూసిన సీఎం కేసీఆర్ ముఖచిత్రంతో కూడిన 'అబ్ కీ బార్.. కిసాన్ సర్కార్' హోర్డింగ్‌లు దర్శనమిస్తున్నాయి. కాగా, పట్టణంలోని గాంధీబాగ్‌లో విశాలమైన స్థలంలో నిర్మించిన మహారాష్ట్ర బీఆర్ఎస్‌భవన్‌ను పార్టీ నాయకులు సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు.

# పెరుగుతున్న దేశీయ విమానప్రయాణికుల సంఖ్య

## నెలవారీగా 15.24శాతం వృద్ధి నమోదు

న్యూఢిల్లీ,జూన్15 :దేశీయ విమానాల్లో ప్రయాణిస్తున్న వారి సంఖ్య భారీగా పెరుగుతున్నది. ఈ ఏడాది జనవరి-మే మధ్య దేశీయ విమానాల్లో 6.36కోట్ల మంది ప్రయాణించారు. గతేడాది 2022 సంవత్సరంలో 4.67కోట్ల మంది ప్రయాణించారు. దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య గతేడాదితో పోలిస్తే జనవరి నుంచి మే మధ్య కాలంలో 36.10శాతం వృద్ధి నమోదైంది. నెలవారీగా 15.24శాతం వృద్ధి నమోదైందని డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ పేర్కొంది. ఇదిలా గత కొద్ది నెలలుగా దేశీయ విమానయానరంగం వివిధ కారణాలతో ప్రతి నిత్యం చర్చల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల దేశంలోని విమానాశ్రయాల్లో రద్దీ నేపథ్యంలో సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ఆ తర్వాత పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్వయంగా దేశ రాజధాని ఢిల్లీలోని విమానాశ్రయాన్ని పరిశీలించి, వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పలు సందర్భాల్లో సేవల్లో అంతరాయం, ప్రయాణికులు, సిబ్బంది అనుచిత ప్రవర్తన తదితర ఘటనలు ఇటీవల కాలంలో ముఖ్యాంశాలుగా మారాయి. ఇటీవల దేశంలోని ప్రముఖ ఎయిర్‌లైన్స్‌లో ఒకటైన గోఫ్టస్ దివాలా ప్రక్రియ కారణంగా సంస్థ కార్యకలాపాలను నిలిపివేయాల్సి వచ్చింది.

# తిరుమలలో అన్యమత ప్రచార కారు

## అధికారులు గుర్తించకపోవడంపై ఆగ్రహం

తిరుపతి,జూన్15 : తిరుమలలో నిఘా వైఫల్యం మరోసారి వెలుగు చూసింది. అన్యమత ప్రచార స్టిక్కర్‌తో కారు తిరుమలకు చేరుకుంది. గరుడాద్రి క్వార్టర్స్ దగ్గర పార్కింగ్‌లో గుర్తు తెలియని వ్యక్తులు కారును నిలిపారు. అన్యమత ప్రచార స్టిక్కర్‌తో ఉన్న కారును గుర్తించినప్పటికీ భద్రతా సిబ్బంది పట్టించు కోలేదు. దీంతో భద్రతా సిబ్బంది తీరుపై, నిఘా వైఫల్యంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కారు తిరుపతి నుంచి తిరుమలకు వచ్చింది. అన్యమతానికి సంబంధించి ఎటువంటి ప్రచారం, స్టిక్కర్లు గానీ తిరుమలకు అనుమతించే పరిస్థితి ఉండదు.

# నాగపూర్‌లో బిఆర్ఎస్ కార్యాలయం

## గులాబీమయం అయిన పట్టణం

నాగ్‌పూర్,జూన్15 : మహారాష్ట్రలో గులాబీ పార్టీ ప్రభంజనం సృష్టిస్తున్నది. మరఠ్వాడాలో పార్టీ విస్తరణపై దృష్టిసారించిన బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్.. నాగ్‌పూర్‌లో పార్టీ శాశ్వత కార్యాలయాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో నాగ్‌పూర్ మొత్తం గులాబీ మయమైంది. పట్టణమంతా బీఆర్ఎస్ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు, జెండాలతో నిండిపోయింది. ఎక్కడ చూసిన సీఎం కేసీఆర్ ముఖచిత్రంతో కూడిన 'అబ్ కీ బార్.. కిసాన్ సర్కార్' హోర్డింగ్‌లు దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని గాంధీబాగ్‌లో విశాలమైన స్థలంలో నిర్మించిన మహారాష్ట్ర బీఆర్ఎస్‌భవన్‌ను పార్టీ నాయకులు సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు. తమ రాష్ట్రంలోనూ తెలంగాణ మాడల్‌ను అమలు చేయాలని అక్కడి రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కేవలం ఐదు నెలల స్వల్ప కాలంలోనే మహారాష్ట్ర రాజకీయాలను, ఏక్‌నాథ్ షిండే సర్కార్‌ను బీఆర్ఎస్ కకావికలం చేస్తున్నది. సీఎం కేసీఆర్ నాందేడ్‌లో నిర్వహించిన చిన్న సమావేశానికే అక్కడి సర్కార్ దిగొచ్చింది. రైతుబంధు తరహాలో రైతులకు సంవత్సరానికి ఎకరాకు రూ.6 వేలు పంటపెట్టుబడి సహాయం గా అందిస్తామని అసెంబ్లీలో ప్రకటించింది. మహారాష్ట్రలో గ్రామస్థాయి నుంచి నియోజకవర్గస్థాయి దాకా విస్తృత నెట్‌వర్క్ ఉన్న శంభాజీ బ్రిగేడ్‌తోపాటు ఆ రాష్ట్రంలోని దాదాపు అన్ని షేత్కరీ సంఘటన్‌లు, పలు స్వచ్ఛంద సంస్థలు బీఆర్ఎస్‌లో విలీనం అయ్యాయి. 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అని సీఎం కేసీఆర్ ఇచ్చిన నినాదంతో మహారాష్ట్ర రైతులు, యువకులు, మహిళలు ఆకర్షితులై గులాబీగూటికి చేరువవు తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యే లు, జడ్పీ చైర్మన్లు, జడ్పీటీసీలు సహా వందలాదిగా సర్పంచ్‌లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాజాగా సీఎం కేసీఆర్ సమక్షంలో ఎన్సీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనశ్యామ్ షెలార్ పార్టీ కండువా కప్పుకున్నారు.



ఆయనతోపాటు అహ్మద్‌నగర్‌కు చెందిన పలువురు ప్రముఖులు బీఆర్ఎస్‌లో చేరారు.

# తెలంగాణలో భారాస తోనే సర్వతోముఖాభివృద్ధి

వేలేరు జూన్ 15 (ప్రజామంటలు): రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవాన్ని వేలేరు మండలంలోని బండ తండా, చింతల తండా, కమ్మరిపేట, సోడాషపల్లి, గుండ్ల సాగర్, మల్లికుదుర్ల గ్రామాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. గతంలో గ్రామాలు ఎలా ఉన్నాయో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరయ్యారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని తీసుకొచ్చేందుకు సీఎం కేసీఆర్ కంకణం కట్టుకున్నారని అన్నారు గ్రామాల అభివృద్ధి దేశ ప్రగతికి నిదర్శనంగా నిలుస్తుందని ఆ దిశగానే ఊరూరా పల్లె ప్రగతి కార్యక్రమానికి శ్రీకరం చుట్టారని అన్నారు పరిశుభ్రత స్వచ్ఛతే లక్ష్యంగా దశలవారీగా పల్లె ప్రగతి చేపట్టడం జరిగిందని తెలిపారు ఇందులో భాగంగా గ్రామాల్లో ఎవెన్యూ ప్లాంటేషన్, నర్సరీ, డంపింగ్ యార్డ్, వైకుంఠధామాల నిర్మాణం, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్లు, పంట కల్లాలు, గ్రామపంచాయతీ భవనాలు, క్రీడ మైదానాలు, ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ను సమకూర్చుకొని పల్లెలను పట్టుసీమలుగా మార్చి ప్రగతి సాధించిందన్నారు.



**ప్రతి గ్రామ పంచాయితీకి ట్రాక్టర్:**
పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి పంచాయతీకి ట్రాక్టర్ తో పాటు ట్రాలీ ట్యాంకర్ ను కొనుగోలు చేసి ఆ ట్రాక్టర్ తో చెత్త సేకరణ చేసి ట్యాంకర్ తో ఇతర నీటి అవసరాలు తీర్చడం లాంటివి చేపట్టి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నారు.

**ఊరుకో డంపింగ్ యార్డ్, సెగ్రిగేషన్ షెడ్:**
డంపింగ్ యార్డు, సిగ్రిగేషన్ షెడ్డు నిర్మాణం చేపట్టి వీటి నిర్మాణాలకు ప్రతి గ్రామానికి రూ.2.50 లక్షలు కేటాయించిందని అన్నారు. డంపింగ్ యార్డ్ లో చెత్త పోస్తున్నప్పటికీ సెగ్రికేషన్ షెడ్డులో తడి పొడి చెత్తను వేర్వేరుగా పోసి ఆ చెత్తను రీసైకిలింగ్ చేసి ఎరువులు తయారు చేయించే దిశగా చర్యలు చేపట్టిందన్నారు.

**పల్లెకో వైకుంఠధామం :**
ఎవరు ఎన్ని ఏండ్లు బ్రతికిన ప్రతి మనిషికి చివరి మజిలీ తప్పదు. ఇందుకు ప్రతి గ్రామంలో వైకుంఠధామం నిర్మాణం చేపట్టడంతో నేడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నిర్మాణం పూర్తయ్యాయి.ఇందుకు గాను ప్రతి వైకుంఠధామానికి రూ.12.60లక్షలు కేటాయించడం జరిగింది అని అన్నారు.

**పల్లె ప్రకృతి వనాలు :**
అటవీ శాతం పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం హరితహారం ప్రారంభించింది.అందులో భాగంగానే గ్రామ పంచాయతీలతో పాటు అవసాల్లోనూ పల్లె ప్రకృతి వనాల నిర్మాణం చేపట్టింది అని తెలిపారు.ఇందుకు గాను ప్రతి గ్రామంలో అర ఎకరం నుంచి ఎకరం వరకు స్థలాన్ని సేకరించి ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు.

**క్రీడా మైదానాలు :**
పాఠశాలలు కేవలం విద్య కోసమే కాకుండా ఖాళీ సమయంలో క్రీడలపై దృష్టి సారించాలని ఆలోచనతో ప్రభుత్వం ప్రతి పాఠశాలలో తెలంగాణ క్రీడా మైదానాలు ఏర్పాటు చేసిందని అన్నారు ప్రతి పాఠశాల లేదంటే సమీపంలో అర ఎకరం నుంచి ఎకరం వరకు స్థల సేకరణ చేసి వాటిని ఏర్పాటు చేసామన్నారు.

**ఇంటికో ఇంకుడు గుంత:**
ఇంట్లోని మురుగు వీధుల్లోకి వచ్చి వీధులను పరిశుభ్రంగా చేయకుండా ఉండేందుకు ఇంటికో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని సూచించిన ప్రభుత్వం అందుకు ప్రతి ఇంకుడు గుంతకు రూ.6000 కేటాయించిందని అన్నారు.

పంట ఆరబోతకు కల్లాలు:
కోసిన పంటను ఆరబెట్టేందుకు అనువైన స్థలాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో పంట అరబోతకు కల్లాలను మంజూరు చేసిందని ఇందుకుగాను దాని యొక్క విస్తీర్ణాన్ని బట్టి ఒక్కొ కల్లానికి రూ.65 వేలు ,రూ,75 వేలు ,రూ.85 వేలు కేటాయించడం జరిగిందని అన్నారు.

**పంచాయతీలను పచ్చగా మార్చేందుకు నర్సరీలు:**
గ్రాముల పచ్చగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం హరితహారం పై దృష్టి పెట్టింది. ఇందుకు ఆయా గ్రామాల పాలకవర్గాలను అధికార యంత్రాంగాన్ని బాధ్యులుగా చేసి గ్రామానికి ఒక నర్సరీని ఏర్పాటు చేసింది ప్రతి నర్సరీలో కనీసం పదివేల మొక్కలను పెంచాలని నిబంధన పెట్టిన ప్రభుత్వం అందుకుగాను రెండు లక్షలను కేటాయించింది ఈ నిధులతో మొక్కలు పెంచడంతోపాటు ఏడాది పాటు నీళ్ళు పోసేందుకు ట్రాక్టర్ వాచర్ కు నిధులు ఇచ్చింది అవెన్యూ ప్లాంటేషన్ కింద పెద్ద మొక్కలు నాటడం ఖాళీ స్థలంలో బ్లాక్ ఫౌండేషన్ చేయడం కోతులకు ఆహారశాలలు ఏర్పాటు చేయడం ఇంటింటికి ఆరు పండ్ల మొక్కలు ఇవ్వడం హరితహారం లో భాగంగా చేయడం జరిగింది.

**రైతు సమావేశాలకు వేదికలు:**
రైతులకు ఒక వేదిక ఉండాలనే ఉద్దేశంతో వ్యవసాయ క్లస్టర్ కు ఒక వేదిక నిర్మించాలని యోచించి ఒక్కో వేదికకు రూ.22.50 లక్షలు కేటాయించడంతోపాటు వెంటనే విడుదల చేయడంతో ఇప్పటికే లైట్ వేదికలు పూర్తి సౌకర్యాలతో రైతులకు అందుబాటులో ఉందని అన్నారు.

ఇలా చెప్పుకుంటూ పోతే లెక్క చెప్పలేని అన్ని పనులను మనం మన గ్రామాలల్లో నిర్మించుకోవడం జరిగింది అని అన్నారు. అనంతరం గ్రామ సఫాయి సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది.

# పల్లె ప్రగతితో గ్రామాల్లో ఆహ్లాద వాతావరణం

## పరిశుభ్రత, స్వచ్ఛతే లక్ష్యంగా కార్యక్రమాలు

## పల్లెప్రగతి దినోత్సవంలో మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్,జూన్15 : తెలంగాణ ప్రభుత్వం పల్లె ప్రగతి ద్వారా చేపట్టిన కార్యక్రమాలతో గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొందని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. దేశ ప్రగతికి పల్లెలు పట్టుగొమ్మలుగా ఉంటాయని భావించి ఆ దిశగా ఊరూరా పల్లెప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పరిశుభ్రత, స్వచ్ఛతే లక్ష్యంగా దశలవారీగా పల్లెప్రగతిని చేపట్టడంతో పట్టణాల్లో ఉన్న సౌకర్యాలు పల్లెల్లో కనిపిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మొండ్రాయి గూడెంలో పల్లె ప్రగతి దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. సందర్భంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పారిశుధ్య కార్మికులను సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గ్రామాలపై పట్టు ఉండడంతో వాటి అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రకృతి వనాలతో ప్లలెలన్నీ పచ్చందాలతో కనువిందు చేస్తున్నాయని అన్నారు. ట్రాక్టర్లు, ట్రాలీలతో



ఇంటింటికీ చెత్త సేకరణ, గ్రామానికో వైకుంఠధామం, డంపింగ్ యార్డు , నర్సరీల ఏర్పాటు, నిరంతరం మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలవుతున్నాయని అన్నారు. ప్లలె ప్రగతి కింద ఇప్పటి వరకు తెలంగాణలో 13,528 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,745 గ్రామపంచాయతీల్లో 1329.73 కోట్ల ఖర్చుతో వైకుంఠధామాలు నిర్మించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, ఐటీడీఏ పీవో అంకిత్, ట్రైనీ కలెక్టర్ పింకేష్, సర్పంచ్ భారతి, ఎంపీపీ విజయ, జడ్పీటీసీ పుష్పలత, ఎంపీటీసీ సదయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో గాంధీజీ గ్రామస్వరాజ్యం

## పల్లె ప్రగతి సాకారం చేసిన కెసిఆర్

## దశాబ్ది ఉత్సవాల్లో మంత్రి ఎర్రబెల్లి



జనగామ,జూన్15: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం పల్లె ప్రగతిని ప్రారంభించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమాలతో గ్రామాల రూపురేఖలు మారయన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్లలె ప్రగతి దినోత్సవాన్ని పాలకుర్తి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ జిల్లా పర్వతగిరిలో, పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం పెరికేడు, గట్టికల్ గ్రామాల్లో జరిగిన పల్లె ప్రగతి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో నిర్వహించిన సభల్లో మంత్రి మాట్లాడారు.గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తుందని భావించి గ్రామాల పరిశుభ్రత, స్వచ్ఛతే లక్ష్యంగా దశలవారీగా ప్లలె ప్రగతి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తా చెదారం, మురుగు కాల్వలను శుభ్రపరచడం,ఎవెన్యూ ఎలాంటేషన్, నర్సరీ, డంపింగ్ యార్డుల్లో పిచ్చి మొక్కలు తొలగింపును చేపట్టిందన్నారు. వైకుంఠధామాల నిర్మాణం, వెజ్,నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణం వంటి కార్యక్రమాలతో ప్లలెలు పరిశుభ్రతతో కనిపిస్తున్నాయని వెల్లడించారు. ప్లలె ప్రగతి కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 13,528 కోట్లను ఖర్చు చేసి గ్రామాలను అభివృద్ధి చేశామని తెలిపారు. సమగ్ర గ్రామీణ అభివృద్ధి కోసం నూతన పంచాయతీ రాజ్ చట్టం అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి ఇంటికి శుద్ధిచేసిన మంచి నీటిని సరఫరా చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు అమలు

(మొదటిపేజీ తరువాయి)

నమ్మరన్నారు. ఆదిలాబాద్‌లో 8 అసెంబ్లీ స్థానాలు మీరు గెలిపించండి.. రాష్ట్రంలో 80 అసెంబ్లీ స్థానాలు గెలిపించే బాధ్యత నేను తీసుకుంటా.. తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించి సోనియమ్మకు జన్మదిన కానుక ఇద్దాం అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రేవంత్ సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం రేవంత్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ ఎమ్మెల్యే జోగు రామన్నను జోకుడు రామన్న అంటే బాగుంటదని విమర్శలు గుప్పించారు. జోగు రామన్న చెల్లని రూపాయని కేసీఆర్ నిర్ణయించారని.. అందుకే జోగు రామన్నకి మళ్లీ మంత్రి పదవి ఇవ్వలేదని అన్నారు. ఆదిలాబాద్‌కు బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. ఆదిలాబాద్ జిల్లాను కాంగ్రెస్ దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తుందని తెలిపారు. జిల్లాలో గృహ నిర్మాణశాఖ మంత్రి ఉన్నా అక్కడి ప్రజలకు ఇల్లు రాలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లు కట్టుకునే పేదలకు రూ.5లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డల కష్టాలు తీరుస్తామని ఆయన స్పష్టం చేశారు. షాద్‌నగర్ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేసీఆర్ మాయమాటలు నమ్మి షాద్‌నగర్ ప్రజలు రెండుసార్లు మోసపోయారన్నారు. కర్ణాటకలో బీజేపీ ఎన్ని కుయుక్తులు చేసినా ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారని తెలిపారు. ఇప్పుడు తెలంగాణలో కూడా కేసీఆర్‌కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ శ్రేణులు గ్రామాల్లో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని.. నిత్యం ప్రజల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# ద్వితీయశ్రేణి నగరాలకు ఐటి విస్తరణ

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగాలు ఇవ్వడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు. ఐటీ హబ్‌కు మరిన్ని నిధులు మంజూరు చేసి విస్తరిస్తాం. సిద్దిపేటలో టీ హబ్ ఏర్పాటు చేస్తాం. 2014లో రాష్ట్రం ఏర్పడిన నాడు రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు కేవలం రూ. 56 వేల కోట్లు మాత్రమే. ఇవాళ రూ. 2.41 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులకు చేరుకున్నామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ మోడల్ అంటే సమగ్ర, సమ్మిళిత, సమీకృత, సమతుల్య అభివృద్ధి అని కేటీఆర్ పేర్కొన్నారు. 3 శాతం గ్రామీణ జనాభా ఉన్న తెలంగాణ దేశంలో 30 శాతం అవార్డులు సాధిస్తున్నాయి. హరితహారం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని 7.7 శాతానికి పెంచాం. మిషన్ భగీరథకు పునాది పడిన గడ్డ సిద్దిపేట అని కేటీఆర్ తెలిపారు. 3 ఎకరాల సువిశాల స్థలంలో రూ.63 కోట్లతో జీప్లస్ 4 అంతస్థుల్లో ఐటీ టవర్‌ను నిర్మించారు. ఈ టవర్ నిర్మాణ పనులకు సీఎం కేసీఆర్ 2020 డిసెంబర్ 10న శంకుస్థాపన చేశారు.

# కోరుట్ల బ్రాహ్మణ ఆర్థిక సమాఖ్య ఆధ్వర్యంలో "ప్రతిభా పురస్కారాలు"



కోరుట్ల టౌన్ జూన్ 15 (ప్రజామంటలు): కోరుట్ల పట్టణ బ్రాహ్మణ ఆర్థిక సమాఖ్య మరియు బ్రాహ్మణ మహిళా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో నిన్న సాయంత్రం నిర్వహించిన కార్యక్రమం లో పదవతరగతి, ఇంటర్ లో ర్యాంకులు సాధించిన విద్యార్థుల ను ఘనంగా సత్కరించి ప్రతిభా పురస్కారలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి జగిత్యాల పట్టణ అధ్యక్షులు మోతే ఉమాకాంత్, పట్టణ బ్రాహ్మణ సంఘ గౌరవ అధ్యక్షులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ మరియు అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ విద్యార్థుల లో ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి పురస్కారాలు ఎంతగానో ఉపయోగ పడుతాయని పురస్కార విజేతలు అందరూ ఇంక ఉన్నత చదువులు చదవాలని వారిని ఆశీర్వదించారు. సమాఖ్య నిర్వాహకులు పాలెపు రామకృష్ణ శర్మ, బ్రహ్మన్న గారి అరుణ్ శర్మ లు మాట్లాడుతూ.... గత సంవత్సరం కూడా సభ్యుల సహకారంతో వైభవంగా ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సమక్షంలో నిర్వహిం చుకొన్నా మని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా అదే ఆన వాయితీని కొనసాగిస్తున్నామని ఇక ముందు కూడా వీటిని మరింతగా ఘనంగా జరుపుతామని తెలిపారు. తర్వాత విద్యార్థుల కు మెమెంటో, ప్రశంసా పత్రం,మెడల్, కీ.శే. బ్రహ్మన్న గారి ఉమామహేశ్వర్ జ్ఞానపకార్థం వారి కుమారుడు బ్రహ్మన్న గారి మణికంత శర్మ అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో కృష్ణ కుమార్ శర్మ రాధా కృష్ణ, ఫణింద్ర శర్మ, స్వరాజ్, అశోక్ రావు, పూర్ణ చందర్, శ్రీధర్, వినయ్, రంగాచార్య, ప్రసా ద్ శర్మ, మహిళా సంఘ సభ్యులు ఉమా రాణి, స్వప్న, శరణ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత



భీమదేవరపల్లి జూన్ 15 (ప్రజామంటలు): ఇటీవల భీమదేవరపల్లి మండలం ములుకనూర్ గ్రామానికి చెందిన సుంచు సాగర్ మరణించగా వారి కుటుంబానికి సాగర్ తో విద్యాభారతి హై స్కూల్ లో చదువుకున్న అతని స్నేహితులు కొదురుపాక మహేష్, బొల్లంపల్లి చరణ్‌రాజ్, రుద్రాక్ష కుమార్, రమణచారి, నాగవల్లి పవిత్ర, పుల్ల నరేష్ ఆర్థిక చేయూత అందించారు.

## జులై 3 వారంలో చలో హైదరాబాద్ సక్సెస్ చేద్దాం

### ఎం.ఎస్.ఎఫ్. సెక్రటరీ పల్లెర్ల సుధాకర్



సికింద్రాబాద్ జూన్ 15 (ప్రజామంటలు): జులై 3 వ వారంలో జరుగు మాదిగ, ఉప కులాల చలో హైదరాబాద్ మహాసభ ను విజయవంతం చేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ అడ్డగుట్టలో జరిగిన ఎం.ఎస్.పీ ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.ఎఫ్ అనుబంధ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణ సాధనకై గత 29 ఏండ్లుగా పోరాడుతున్న మంద కృష్ణమాదిగ తో అంతా కలసి ముందుకు కదలలాని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పు మల్లికార్జున్ మాదిగ, వేణుగోపాల్ , గణేష్, మహేశ్ పాల్గొన్నారు.

## "జగిత్యాల తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవము"




జగిత్యాల జూన్ 15 (ప్రజామంటలు): తెలం గాణ దశాబ్ది ఉత్సవాలలో భాగముగా ఈ రోజున జూన్ 16 జగిత్యాల మున్సిపాలిటీ ద్వారా "తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవ ము"కార్యక్రమము నిర్వహించడం జరుగుచు న్నది.తేది: 16.06.2023 కార్యక్రమములు ఏర్పాటు చేయడం జరిగినది.8.30 గంట లకు టౌన్ హాల్ యందు "రంగోలి" కార్యక్ర మము 9.00 గంటలకు టౌన్ హాల్ కొత్త బస్ స్టాండ్ నుండి టవర్ వయ గంజ్ రోడ్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ... 9.30 గంటలకు పాత బస్ స్టాండ్ సర్కిల్ వద్ద తెలంగాణ ఔట్ లైన్ ఆకారములో మానవ హారం. 9.45 గంటలకు మున్సిపల్ కార్యాలయం యందు జెండా ఆవిష్కరణ కార్యక్ర మం.... 10.10 టౌన్ హాల్ లో రంగోలి విజేతల ఎంపిక.... 10.45 టౌన్ హాల్ లో పట్టణ ప్రగతి పై సభా కార్యక్రమం సమావేశం అనంతరం భోజనము ఏర్పాటు చేయడమైనది. ఇట్టి కార్యక్రమముల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ షేక్ యస్మీన్ బాషా, గౌరవ అదనపు కలెక్టర్ మంద మకరంద, గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్, గౌరవ కౌన్సిల్ సభ్యులు పాల్గొంటారు. కావున తమరు ఈ కార్యక్రమములో తప్పనిసరిగా హాజరు కాగలరని జగిత్యాల పురపాలక సంఘం కమిషనర్ కోరనైనది.

## పారిశుధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేత



కొడిమ్యాల జూన్ 15 (ప్రజామంటలు): కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ లోని పారిశుధ్య కార్మికులు పల్లె ప్రగతిలో భాగంగా గ్రామం ని చెత్త లేకుండా మరియు మురికి కాలువలను చెత్తాచెదారం లేకుండా అందంగా శుభ్రపరచినందుకు తెలంగాణ ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలను పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ ఏలేటి మమత, ఈవో మహేష్, చేతుల మీదుగా అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గడ్డం శ్వేత లక్ష్మారెడ్డి, దుబ్బాక రాధా రాజు, కాయిత జలజ రాజు, మొగిలి రాకేష్, కోలకాని పుష్పలత, దీకొండ చంద్రశేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకున్న సిఐ రమణమూర్తి




ధర్మపురి జూన్ 15 (ప్రజామంటలు): ఈరోజు శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానంనకు నూతనంగా నియమితులైన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమణమూర్తి ని స్వాగతించి, పిదప దేవస్థానం పక్షాన శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఇచ్చి సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రెనవేషన్ కమిటి సభ్యులు వేముల నరేష్, వీరవేణి కొమురయ్య, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నేరెళ్ల విజయ్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# వయోవృద్ధులు ఆత్మగౌరవంతో జీవించాలి

- తల్లిదండ్రుల పట్ల గౌరవం లేనివారు మనుషులే కారు
- సీనియర్ సిటిజన్స్ బ్రతికి ఉన్నంతకాలం తమ పేరిటనే ఆస్తులు పెట్టుకోవాలి: సీపీ ఏ.వి. రంగనాథ్



హనుమకొండ జూన్ 15 (ప్రజామంటలు) : జిల్లాలోని గోపాల పురంలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన 'ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.వి. రంగనాథ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వయో వృద్ధు లు ఆత్మగౌరవముతో హుందాగా జీవించాలని కోరారు. సమా జంలో ఎంతోమంది వృద్ధులు అనేక కుటుంబాలలో నిత్యం వేధింపులు ఎదుర్కొంటున్నారని అంటూ, పిల్లల కుటుంబ విషయాల్లో అనవసరంగా జోక్యం చేసుకోకుండా తమ పెద్దరికాన్ని కాపాడుకోవాలని అన్నారు. తల్లిదండ్రుల పట్ల గౌరవం లేనివారు మనుషులేకారని అన్నారు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారి పోయి, మానవీయ విలువలు మరిచిపోయి, తల్లిదండ్రులపట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. వృద్ధులకు ఉన్న స్థిర, చర ఆస్తులను తాము ఉన్నంతకాలం తమ పేరిటనే పెట్టుకోవాలని అన్నారు. తమ బాధ్యత తీరిపోతుందని అనుకొని త్వరగా ఆస్తులను తమ పిల్లల పేరిట రాసినవారు చాలామంది తర్వాతకాలంలో ఇబ్బందులను ఎదుర్కొన్నవారేనన్నారు. చట్టపరమైన సమస్యలుంటే తప్పకుండా పోలీసుశాఖ సహకరిస్తుందని, ఎలాంటి అనవసర విషయాల్లో జోక్యం చేసుకోకుండా చివరి దశలో ప్రశాంతంగా జీవించాలని కమీషనర్ ఆకాంక్షించారు. జిల్లా సంక్షేమ శాఖాధికారిణి మధురిమ మాట్లాడుతూ.... 2007వయోవృద్ధుల, తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం అమలులో భాగంగా వృద్ధులకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు, హనుమకొండ సి.డబ్ల్యు.సి. సభ్యులు కజాంపురం దామోదర్ మాట్లాడుతూ.... 82% గృహాల్లో వృద్ధులు ఏదో ఒక విధమైన వివక్షతను, హింసను ఎదుర్కొంటున్నారని అన్నారు. కుటుంబంలో ఎక్కువగా కొడుకుల చేత, కొడళ్ల చేత మానసిక, శారీరక హింసలను ఎదుర్కొంటున్నారని అన్నారు. వృద్ధులెవరుకూడా తమను సాకే కొడుకులు, కూతుళ్లు వారిపిల్లలపట్ల వివక్షతపురితంగా వ్యవహరించకూడదని సూచించారు. తర్వాత మాట్లాడిన డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. మదన్మోహన్ మాట్లాడుతూ వయోవృద్ధులు ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో తెలిపారు. 56వ డివిజన్ కార్పోరేటర్ సిరంగి సునీల్ కుమార్, లయన్స్ క్లబ్ రీజినల్ మేనేజర్ వేణుగోపాల్ లష్కర్ సింగారం మెడికల్ ఆఫీసర్ మాట్లాడారు. తొలుత అతిథులను వేదికపైకి ఆహ్వానించి, సంస్థ ఆశయాలను వివరించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు దామెర నర్సయ్య (విశ్రాంత డిఎస్పి) అధ్యక్షతన సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ 2018 నుండి ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. తదనంతరం సి.పి. ని శాలువా, మొమెంటో తో సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు నాగులగాం నర్సయ్య, కార్యవర్గ సభ్యులు కొండబత్తిని రాజేందర్, గంటి సాంబయ్య, గోకారపు రాజేందర్, వర్దెల్లి మలహల్ రావు, మల్లారెడ్డి, అర్జున్ రావు, జనవిజ్ఞాన వేదిక జిల్లాకార్యదర్శి పరికిపండ్ల వేణు, పెద్దసంఖ్యలో సీనియర్ సిటీజన్స్, అంగన్ వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా మంత్రి ఎర్రబెల్లి

### ర్యాలీలో మహిళలతో కోలాటం



జనగామ జూన్ 15 (ప్రజామంటలు): రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు, జనగామ జిల్లాలలో మంత్రి పల్లె ప్రగతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి కోలాటం ఆడారు. పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఆ తరువాత ర్యాలీగా వెళ్లి మన ఊరు – మన బడి పాఠశాలను ప్రారంభించి, అక్కడ ఏర్పాటు చేసిన సభలో సఫాయి కార్మికులను మంత్రి, కలెక్టర్ కొత్త బట్టలు,అప్రాన్, బూట్లు ఇచ్చి సత్కరించారు. అనంతరం పాఠశాల అవరణలో జరిగిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 14 వేల 4 వందల 56 గ్రామాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు. ప్రతి ఇంటికి నల్లా ద్వారా శుద్ధిచేసిన మంచి నీటిని సరఫరా చేస్తున్న దేశంలోనే ప్రథమ రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ....ఇవ్వాళ పల్లెల్లో పల్లె ప్రగతి పండుగ జరుగుతున్నది. గ్రామాలకు అన్ని రకాల సదుపాయాలు కలిగినయి. సాగునీరు, తాగు నీరు, కరెంటు, చెరువులు నిండాయి. గతంలో నాడు – నేడు అనే ఫ్లెక్సీల ద్వారా జరిగిన అభివృద్ధిని ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు. అప్పట్లో ఎండాకాలం వచ్చిందంటే సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చేదని త్రాగునీరు కోసం ఒక యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడేది అన్నారు ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని గుర్తుకు చేశారు గ్రామాల అభివృద్ధి ద్వారా పట్టణాల్లో ఉన్న ప్రజలు గ్రామాలకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. చెడును మంచిగా మార్చే విధంగా చెత్తను ఎరువుగా మార్చే ఏర్పాట్లు జరిగాయి. గ్రామాల్లో విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయి. అందుకే మనం గ్రామాల్లో పల్లె పండుగ జరుపుకోవాలి. ఈ సందర్భంగా జిల్లాలో జాతీయస్థాయిలో అత్యుత్తమ సేవలందించిన, పాలకుర్తి, కడివండి, కొడవటూరు, చిన్న పెండ్యాల గ్రామపంచాయతీలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టం కింద నాలుగు కోట్ల నల్భై ఒక్క లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిపిఓ రంగాచారి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామిరెడ్డి, డీఈఓ రాము, జిల్లా స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణలో కన్నా ఛత్తీస్ ఘడ్ రైతులకే ఎక్కువ లాభాలు

- ధాన్యం కొనుగోలోనూ ఝూటా ముచ్చట్లే!
- మహిళా సంఘాలకు పూర్తిస్థాయి సహకారాలు
- ఛత్తీస్‌గఢ్ లో తీన్మార్ మల్లన్న, తీన్మార్ మల్లన్న టీం,మరియు తెలంగాణ రైతులు



రాజ్ నంద గావ్ (ఛత్తీస్ ఘడ్) జూన్ 15 (ప్రజా మంటలు) :ఛత్తీస్‌గఢ్ రైతుల కంటే తెలంగాణ లే రైతులే మెరుగైన పద్ధతిలో ప్రభుత్వ పథకాలు ద్వారా సహకారం అందుతుందని సీఎం కెసిఆర్, బోయినపల్లి వినోద్ కుమార్, అవసరమైతే తెలంగాణ అన్నదాతలు అక్కడికి వెళ్లి పరిశీలించవచ్చని సవాల్ విసిరారు.దీంతో సీఎం కేసీఆర్,వినోద్ కుమార్ సవాలను సేకరించిన ప్రశ్నించే గొంతుక, క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న అసలు విషయం తెలుసుకునేందుకు 10 బస్సులు సుమారు 500 మంది రైతులు మీడియా ప్రతినిధులతో ఛత్తీస్‌గఢ్ లో పర్యటిస్తున్నారు. అందులో భాగంగానే తొలిరోజు ఛత్తీస్‌గఢ్ లో రాజ్ నధగావ్, దుర్గా జిల్లాలలో తెలంగాణ రైతులు పర్యటించారు. అక్కడకు చేరుకున్న రైతులకు ఘన స్వాగతం లభించింది. రాజ్ నధగావ్ జిల్లా డీసీసీ అధ్యక్షులు సవాజ్ ఖాన్. జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖేష్ చంద్రశేఖర్ అన్నదాతలకు స్వాగతం చెప్పారు. ఆ తరువాత హామీలీడ్ దొంగర్ గావ్ లో రైతుల టూర్ కొనసాగింది. ఛత్తీస్‌గఢ్ లో ప్రభుత్వం మహిళ సహాయం సహాయక రైతు సంఘాలు యాక్టివ్ గా పని చేస్తున్నాయని, ఈ సంఘాలను ఛత్తీస్‌గఢ్ సర్కా ర్ అత్యధికంగా ప్రోత్సహిస్తుందని, ఈ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ దన్ పథకం ద్వారా గోటాన్ పేరుతో అవసరమైన షెడ్లను నిర్మించి ఇస్తుందని రైతులు తెలి పారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు 100 శాతం సబ్సిడీ రుణాలు గొర్రెలు, మేకలు, ఆవులు, బర్రెలను అందిస్తుం దని, గ్రామ జనాభాను బట్టి ప్రతి గ్రామములో 5 నుంచి 10, ఆ పై యూనిట్లను సర్కార్ ఏర్పాటు చేయించిందని, వీటి నిర్వ హణ మహిళా సంఘాలకి అప్పజెప్పిందని మహిళలు తెలిపారు. అలా ఏర్పాటు చేసిన మహిళా సంఘాల రైతులకు ఒక్కో యూని ట్కు 60 గొర్రెలు లేదా మేకలను పంపిణీ చేసింది. గొర్రెలు మేకలు వద్దనుకుంటే యూనిట్ కు 10 ఆవులే లేదు 10 బర్రెలు లేదా 500 నుంచి 1000 కోళ్లను పంపిణీ చేస్తుంది. తెలంగాణలో కొన్నాళ్ల క్రితం వరకు గొర్రెల పంపిన స్కీం కొనసాగిన విషయం తెలిసింది మన రాష్ట్ర సర్కార్ ఈ స్కీముల ద్వారా ప్రతి యూనిటుకు 20 గొర్రెలకు ఒక పొట్టేలును అందజేసింది. ఇందుకోసం రైతుల నుంచి డిడి ల రూపంలో వేలాది రూపాయలను కట్టించుకున్నది.కానీ ఛత్తీస్‌గఢ్ సర్కార్ జీవాల పంపిణీ విధానములో అలాంటి పద్ధతి లేదు. మహాత్మా గాంధీ ధన్ స్కీం ద్వారా మహిళా రైతు సంఘాలకు 100 శాతం సబ్సిడీతో గొర్రెలు మేకలు, ఆవులు, బర్రెలు అందజేస్తుంది. అయితే ఇన్ని రోజులు దేశంలో ఎక్కడా లేని విధంగా తానే రైతులకు గొర్రెలను సబ్సిడీ రూపంలో అందజేసినట్లు ప్రకటించిన కేసీఆర్ మాటలు మన రైతుల చతిస్గడ్ పర్యటనతో ఉత్తవేనని తేలిపోయిందని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ముందు తెలంగాణ సర్కార్ అమలు చేస్తున్న స్కీం ఎందుకు పనికి రావనే అభిప్రాయానికి రైతులు వంచినట్లై యిందని, ఈ విషయం లో మందుగా చెప్పిన విషయమే వాస్తవమని నిరూపితమైనదని తీన్మార్ మల్లన్న తెలిపారు.

### ధాన్యం కొనుగోలోనూ ఝూటా ముచ్చట్లే

ఇక ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చెప్పిన ముచ్చట్లు అన్ని పచ్చి అబద్దాలని తేలిపోయిందని, దేశంలో ఏ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని ఛత్తీస్ గఢ్ లోనైతే, ఎకరాకు 12 కింటాలే అక్కడ ప్రభుత్వం కొంటాందని తెలంగాణ మంత్రులు చెప్పిన మాటలన్నీ తప్పుడు ప్రచారాలేనని, ఛత్తీస్‌గఢ్ లో ఎకరాకు 20 కింటాలు కొనుగోలు చేస్తుందని స్పష్టమైనదని రాజ్ నందుగావ్ జిల్లా లో ఛత్తీస్‌గఢ్ రైతులతో మన రాష్ట్ర అన్నదాతల సమావేశాలలో తెలిపోయిందని ఆయన తెలిపారు. ఈ చతిస్గడ్ యాత్రలో భాగంగా తెలంగాణ రైతులు, తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా–కో కన్వీనర్ కొమ్మల ప్రవీణ్ రాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులను వేధిస్తే శిక్షార్హులు

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



జగిత్యాల జూన్ 15 (ప్రజామంటలు): వయోవృద్ధులను వెదిస్తే సిక్షార్హులేనని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా అన్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వయో వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా ముద్రించిన అవగా హన సదస్సులు ప్రచార పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్క రించారు. వయో వృద్ధుల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశో క్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్ వివిధ సమస్యల పై కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో వృద్ధుల వసతి గృహం నిర్మాణం సత్వరంగా పూర్తి చేయిం చాలని, వయో వృద్ధులను వేధిం చిన వారిపై పోలీసు లకు ఫిర్యాదు చేస్తే సత్వ రం తగు చర్యలు తీసు కో వాలని వారికి ఆదే శాలు జారీచేయాలని కో రారు. సంఘం నిర్వహణకు ఒక భవనం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి.సి. హన్మంతు రెడ్డి, కోశాధికారి వి. ప్రకాష్ రావు, నాయ కులు సయ్యద్ యూసుఫ్, ఎం.డి. ఎక్బాల్, యాకూబ్, గౌరీ శెట్టి విశ్వనాథం, సత్యనారాయణ, కరుణ, అశోక్ రావు, బోల్లం విజయ్, నాయిని సంజీవ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

### దేవాదాయశాఖ ఈ.ఓ. వేణుగోపాల్



జగిత్యాల జూన్ 15 (ప్రజా మంటలు): దేవాలయ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దేవాదా య శాఖ కార్యనిర్వహణ అధికారి పి. వేణుగోపాల్ హెచ్చరించారు. జగిత్యాల పట్టణము విద్యానగర్ లో గల శ్రీ రామ మందిరం యొక్క 476, 477, 480, 481 సర్వే నెంబర్లలో విస్తీర్ణం 9-09 ఎకరాల భూమిలో గురువారం ఆలయ ఈఓ పి. వేణుగోపాల్, ఆలయ చైర్మన్ కాశెట్టి తిరుపతి ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఈ.ఓ పి. వేణుగోపాల్ మాట్లాడుతూ.... దేవాలయ భూములలో అక్రమణలకు, అక్రమ దారులకు చోటు లేదని చెబుతూ అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని తెలిపారు. అక్రమ దారులపై శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ దేవాలయ రేనోవేషన్ కమిటీ సభ్యులు నర్సింగరావు, రాజేశ్వర్ రెడ్డి, శంకర్, గోపాల్ నాయక్ దేవాదాయ శాఖ సిబ్బంది కోంద్ర రవి, భార్గవ్, అర్చకులు గోపాల్, శశాంక మౌళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ



జగిత్యాల (ప్రజామం టలు): పట్టణ ంలోని కొత్త వాడ, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ శోభాయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా జగిత్యాల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం భక్తిశ్రద్ధలతో మహిళలు, పిల్లలు విశేష సంఖ్యలో పాల్గొని మాతలు నెత్తిపై బోనం ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల శోభా యాత్ర పట్టణ వీధుల గుండా తిరుగుతూ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని బోనాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు కుల బాంధవులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి సీఎం కేసీఆర్



జనగామ జూన్ 15 (ప్రజామంటలు): జనగామ నియోజకవర్గం జనగామ మండలం గానుగుపహాడ్ గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన నెమిలి బాలనర్సయ్య అనారోగ్యంతో వైద్యానికి ఖర్చు కాగా బిఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సిఎంఆర్ఎఫ్ నిధి నుండి 30,000 రూపాయలను మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును బాధితునికి నాగపురి కిరణ్ కుమార్ వారి గ్రామములో అందజేశారు. ఈ సందర్భంగా బాధితడు మాట్లాడుతూ మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈగ్రామ సర్పంచ్ సానబోయిన శ్రీనివాస్, ఎంపీటీసీ రెడ్డబోయిన బాలస్వామి, గ్రామశాఖ అధ్యక్షులు ఎడమ ఐలయ్య, గ్రామ ఉప అధ్యక్షులు కుర్ర శంకర్, బత్తిని అశోక్,రంగు శంకర్, చింతల వేణు ఉదయ్, గుండె రాజు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అర్బన్ మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి గా శేఖర్



జగిత్యాల జూన్ 15 (ప్రజామంటలు): భారతీయ జనతాపార్టీ జగిత్యాల అర్బన్ మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా బాపురపు శేఖర్ నియమితులయ్యారు. గురువారం జిల్లా కేం ద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి జగిత్యాల అర్బన్ మండల యువ మోర్చ ప్రధాన కార్యదర్శి గా బాపురపు శేఖర్, ఉపాధ్యక్షులు రాగుల విజయ్ చందర్, ఈడుదుల గంగ రాజం లను నియమిస్తు నియామక పత్రాన్ని జగిత్యాల బిజెపి యువ మోర్చ అధ్యక్షులు బొల్లం అజయ్ కుమార్, అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు గడ్డం రాంరెడ్డి, యువ మోర్చ అధ్యక్షులు బొల్లం అజయ్ కుమార్, మండల ఇంచార్జీ జున్ను రాజేందర్, కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, యువ మోర్చ అధికార ప్రతినిధి కుర్మ రమేష్, కాయితి శంకర్, అర్బన్ దళిత మోర్చా అధ్యక్షులు బాపురపు గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## "శ్రద్ధాంజలి"



మాజీ మంత్రి కీ.శే. జువ్వాడి రత్నాకర్ రావు ధర్మపత్ని సుమతి గురువారం మృతి చెందారు. వారి అంత్యక్రియలు వారి స్వగ్రామమైన తిమ్మాపూర్ గ్రామంలో (ధర్మపురి మండలం, జగిత్యాల జిల్లా) సాయంత్రం 5:00 గంటలకు జరుపుతున్నారు. ఈ విషయాన్ని వారి కుమారులు జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి నవనీత కృష్ణ రావు, చంద్రశేఖర్ రావులు తెలియజేశారు.



**జగిత్యాల పట్టణంలో సామంతుల హెూటల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా హాజరై యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపి, అల్పాహారం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.**

## కేసీఆర్‌కు మాత్రమే దేశసారధ్యం సాధ్యం

**(మొదటిపేజీ తరువాయి)**

లూటీ అవుతున్నాయని, బ్యాంకుల స్కామ్ వెనుక మోదీ ప్రభుత్వం ఉన్నట్లుందని ఆరోపించారు. దేశ వనరులను కాంగ్రెస్, బీజేపీ ఉపయోగించుకోలేక పోయిందని వ్యాఖ్యానించారు. వామపక్షాలు అభిప్రాయ భేదాలు పక్కన పెట్టి ప్రజల పక్షాన నిలబడాల న్నారు. సీఎం కేసీఆర్‌కు తెలుగు ప్రజలు అందరూ మద్దతు తెలపాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలపై ప్రజలు విసిగి వేసారి పోయారన్న మంత్రి వేముల అక్రమాలకు బిజెపి కేరాఫ్ అడ్రస్ అయిందన్నారు. బ్యాంకులు లూటీ అవుతుంటే ప్రధాని ఎందుకు మౌనం వహిస్తున్నారో తెలపాలన్నారు. ప్రజల సొమ్ముకు ఏ విధంగా భద్రత కల్పిస్తున్నారో చెప్పడం లేదన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంస్కరణలు ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. ఆర్థిక నేరగాళ్లను కట్టడి చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్న మంత్రి.. వనరులను సద్వినియోగం చేసుకోవాలన్న ఆలోచన కాంగ్రెస్, బీజేపీకి లేదన్నారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదన్నారు. తెలంగాణలో రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నప్పుడు దేశంలో రైతులకు ఉచిత కరెంట్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. ఇదిలావుంటే కెసిఆర్ నిర్ణయంతో విపక్షాలకు దిక్కుతోచకుండా పోయింది. కాంగ్రెస్, బిజెపిల కు అసలు అంశం లేకుండా పోయిందన్న భావన వస్తోంది. జాతీయ రాజకీయాల్లో క్రియాశీలక పాత్రపై సీఎం కేసీఆర్ గతంలోనే చేసిన ప్రకటన ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ సీరియస్‌గా తీసుకోవాలన్నారు. కేసీఆర్ ప్రకటన తర్వాత ఇప్పుడు రాజకీయ చర్చలన్నీ ఆయన చుట్టూనే చర్చ కేంద్రీకృతమయ్యాయి. దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాలతో పాటు రాష్ట్రంలోని సాధారణ ప్రజానీకం కూడా కేసీఆర్ జాతీయ రాజకీయరంగ ప్రవేశం, అందుకు దారితీసిన పరిస్థితులు, పర్యవసానాలు, భవిష్యత్తులో చోటు చేసుకోనున్న పరిణామాలు, బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత మార్పులపై ఊహాగానాలు, అంచనాలు సాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ కాలం నుంచి ఎత్తుగడలను వేయడంలో కెసిఆర్ సిద్ధహస్తుడు. జాతీయ రాజకీయాల్లో పెను మార్పులకు కెసిఆర్ కేంద్ర బిందువు కాగలరని కొందరు తాజా పరిస్థితిని విశ్లేషిస్తున్నారు. మొత్తంగా కెసిఆర్ జాతీయ రాజకీయాలకు చేరువ అవుతున్నారని తెలుస్తోంది. నేతల వ్యాఖ్యలు కూడా దీనిని బలపరుస్తోంది. తాజాగా మంత్రి వేముల బిజెపి తీరును విమర్శిస్తూ కెసిఆర్ తగిన సమయంలో తగు నిర్ణయం తీసుకుంటారని అన్నారు.

## మత మార్పిడి వ్యతిరేక చట్టానికి చెల్లుచీటి

**(మొదటిపేజీ తరువాయి)**

బీజేపీ ప్రభుత్వం చేసిన అన్ని మార్పులను కూడా తిప్పికొట్టారు. పాఠశాలలు, కళాశాలల్లో శ్లోకంతోపాటు రాజ్యాంగ ప్రవేశికను తప్పనిసరిగా చదవాలని మంత్రివర్గం నిర్ణయించిందని పాటిల్ చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్న సమయంలో చేసిన చట్టం స్థానంలో వ్యవసాయ మార్కెట్ల (ఏపీఎంసీ)పై కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేబినెట్ నిర్ణయించింది.

# దేశమంతా తెలంగాణ మోడల్ అమలు కావాలి




**(మొదటిపేజీ తరువాయి)**

అది దేశమంతా పాకుతుంది. నాగ్‌పూర్‌లో ఆఫీసు ప్రారంభించుకున్నాం. ఔరంగాబాద్, పుణెలోనూ త్వరలో పార్టీ ఆఫీసులను ప్రారంభిస్తాం అని కేసీఆర్ తెలిపారు. దేశం మారాల్సిన సమయం వచ్చేసింది.. ఆలోచన తీరు మారకపోతే ఎన్నికలు ఎన్ని వచ్చినా ఎలాంటి మార్పురాదు అని కేసీఆర్ పేర్కొన్నారు. లక్ష్యం లేని దేశం ఎక్కడకు వెళ్తోంది..? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఈ విషయం ఆలోచిస్తే నాకు భయమేస్తోంది. జనాభా విషయంలో మనం చైనాను కూడా దాటేశాం. దేశంలో ఎలాగైనా ఎన్నికల్లో గెలవడం లక్ష్యంగా మారింది. ఎన్నికల రాజకీయతంత్రంలో దేశం చిక్కుకుపోయింది. ప్రతి ఎన్నికలోనూ నేతలు కాదు.. జనాలు గెలవాలి. ఎన్నికల్లో జనం గెలిస్తే సమాజమే మారుతుంది. జనం చంద్రుడు, నక్షత్రాలు కోరడం లేదు.. నీళ్లు ఇవ్వమని కోరుతున్నారు అని కేసీఆర్ పేర్కొన్నారు. మహారాష్ట్ర దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రం అని కేసీఆర్ తెలిపారు. కానీ అలాంటి మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో 8 రోజులకు ఒకసారి తాగునీరు వస్తుంది. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా ప్రజల స్థితిగతులు మారలేదు. మహారాష్ట్ర సంగతి పక్కకు పెట్టండి.. దేశ రాజధాని ఢిల్లీలోనూ అదే దుస్థితి. గంగా, యమునా డెల్టా ప్రాంతమైన ఢిల్లీలోనూ ఇదే దుస్థితి ఉంది. ఢిల్లీలో తాగునీరే కాదు.. విద్యుత్ కొరత సమస్య కూడా ఉందని కేసీఆర్ తెలిపారు. మహారాష్ట్రలో అనేక పార్టీల నుంచి సీఎంలు వచ్చారని పేర్కొన్న కేసీఆర్.. ఈ రాష్ట్ర పరిస్థితులను మాత్రం ఏ సీఎం కూడా మార్చలేదన్నారు. ఇప్పటికైనా జనం గెలిచే రాజకీయాలు చేయాలి. ఇటీవల కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ ఓడింది.. కాంగ్రెస్ గెలిచింది. పరిస్థితుల్లో మార్పు రానప్పుడు ఎవరు గెలిచి ఏం ప్రయోజనం..? ప్రస్తుతం మన దేశంలో దళితుల పరిస్థితి ఏంటి..? ఎస్సీల పరిస్థితులు మారనంత కాలం దేశం అభివృద్ధి చెందదు. బరాక్ ఒబామా అధ్యక్షుడు అయ్యాకే అమెరికాలో పాప ప్రక్షాళన జరిగింది. దేశంలో దళితుల, ఆదివాసీల ఉద్ధరణ జరిగి తీరాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇప్పటికీ వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని కేసీఆర్ చెప్పారు. ప్రపంచంలో భారత్‌లోనే ఎక్కువ శాతం సాగు యోగ్యమైన భూమి ఉంది. మనం తలుచుకుంటే దేశంలోని ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వొచ్చు. భగవంతుడు ఎన్నో వనరులు సమృద్ధిగా ఇచ్చినా ప్రజలకు ఎందుకీ కష్టాలు. జల విధానం సమూలంగా మారితేనే మార్పు సాధ్యమవుతుంది. విద్యుత్ విషయంలోనూ ఎన్నో సమస్యలు ఉన్నాయి. దేశంలో బొగ్గుకు కొరత లేదు, అయినా విద్యుత్ సమస్య ఉంది. దేశంలోని బొగ్గుతో 150 ఏండ్లు విద్యుత్ ఇవ్వొచ్చని కోల్ ఇండియానే చెప్పింది. వ్యవసాయానికి సరిపడ కరెంట్ ఇవ్వడం లేదు. గతంలో తెలంగాణలో మహారాష్ట్ర కంటే ఎక్కువగా రైతు ఆత్మహత్యలు జరిగేవి. ఇప్పుడు తెలంగాణలో సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్ లభిస్తోంది. పుష్కలంగా సాగునీరు కూడా అందిస్తున్నాం. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గిపోయాయని కేసీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కె కేశవరావు, బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముల పల్లెలో భూమి పూజ చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్

### పారిశుద్ధ్య కార్మికులను సన్మానం

గొల్లపల్లి జూన్ 15 (ప్రజామంటలు): పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందనీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉద్ఘాటించారు. గురువారం గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో నూతనంగా చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ కార్యాలయల సొంత భవనం నిర్మాణం పనులకు ఎమ్మెల్సీ ఎల్. రమణ తో కలిసి మంత్రి శంకుస్థాపన చేసి శిలా ఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు పల్లెలు అభివృద్ధికి ఆమడ దూరం నిలిచేవని ,ప్రస్తుతం ప్రతి పల్లె ప్రజలకు కావలసిన మౌలిక వసతులతో కలకలలాడుతూ విరాజిల్లుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని ఆ దిశగా ప్రతి రైతుల సంక్షేమం వారి అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తూ వినుత్న సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు ,కమ్యూనిటీ హాల్లో నిర్మాణాలకు ,మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్ల నీరు 24 గంటల విద్యుత్ సరఫరా, వివిధ రకాల అసరా పింఛన్లు, రైతుబంధు, రైతు బీమా వంటి సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి గడపకు ఒకటి రెండు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని పేర్కొన్నారు .సాగునీటి కొరత తీర్చేందుకు మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల పూడికతీత కాళేశ్వరం ప్రాజెక్టు వంటి భారి నీటి పారుదల ప్రాజెక్టులు నిర్మించి దేశానికి తలమనికంగ మారిందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా వివక్షకు గురైంది అన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ప్రధా సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. ధరణి పోర్టల్ పై ప్రతిపక్షాలు అర్ధరహిత ఆరోపణలు తరతరాలుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని లక్ష్యంతో తెలంగాణ సర్కార్ నూతన గ్రామాలు చేస్తున్న ధరణి పోటాను రద్దు చేస్తామని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడడం అర్ధరాహితమని మంత్రి కోప్పులఈశ్వర్ విమర్శించారు . ధరణి పోర్టల్ పై అవగాహన రాహిత్యంతోనే ఇలాంటి ప్రేలాపనలు పేలుతున్నారని నిజానికి ధరణి పోర్టల్ వల్ల గ్రామాల్లో అత్యధికంగా పరిష్కారమయ్యాయి అన్నారు ఏవో కొన్ని చిన్న చిన్న సమస్యల మీద ఇస్తే తప్ప ధరణి పోర్టల్ భేషుగ్గా ఉందని మంత్రి అన్నారు . అనంతరం తెలంగాణ దశాబ్ది దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవంను పురస్కరించుకొని పలువురు పారిశుద్ధ్య కార్మికులను మంత్రి శాలువాలు కప్పి సన్మానించారు. వారి పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంకరయ్య ,వైస్ ఎంపీపీ సత్తయ్య ,జెడ్పిటిసి జలంధర్, సర్పంచ్ గంగారెడ్డి ,ఏఎంసీ చైర్మన్ హన్మ డ్లు ,మాజీ వైస్ చైర్మన్ గంగాధర్, బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు రమేష్, బాబు, యూత్ అధ్యక్షుడు రవీందర్, టిఆర్ఎస్వి మండల శాఖ అధ్యక్షుడు చందు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తాహసిల్దార్ మధు ,ఎంపీడీవో నవీన్, మండల వైద్యాధికారి రాధికరాణీ, గ్రామస్తులు వివిధ గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.





**ములుకనూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో (1986 - 87) పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితుడు పోతుగంటి రాజు ఇటీవల అనారోగ్య కారణా లతో చనిపోగా దశదిన కర్మ సందర్భంగా తోటిమిత్రులు 5,116 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గిరబోయిన కొమురయ్య, గుడికందుల ప్రభాకర్, సంపత్, మిఠాయి ప్రభాకర్, దొంతరబోయిన రవీందర్, మర్వాక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.**



తెలంగాణ కుమ్మర సంఘం 1355/07 జనగామ జిల్లాలోని కుమ్మర్ల స్థితిగతులపై సర్వే చేపడతామని, దానిలో భాగంగానే స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కన్వీనర్ గా ఆరూరి నగేష్‌ను నియమించిన జనగామ జిల్లా అధ్యక్షులు ఏనుగుతల యాదగిరి.



జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం మాదారం గ్రామంలో బాల్నే సత్తయ్య అనారోగ్యంతో మరణించగా అంత్యక్రియలకు కర్ర సహాయం చేసిన శాగ ధనప్రకాష్ సుజనా ఫౌండేషన్ చైర్మన్ శాగ దేవరాజ్.

## తాడూరి సంతోష్ రాజు పుట్టినరోజు, అన్నదానం



జనగామ జూన్ 15 (ప్రజామంటలు): జనగామ అమ్మ ఫౌండేషన్ టీం సభ్యుడు తాడూరి సంతోష్ రాజు పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని సాయిబాబా టెంపుల్ వద్ద రోడ్ సైడ్ నివసిస్తున్న నిరాశ్రయులకు ఒక పూట ఆకలిని తీర్చి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్ కుమార్, జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, జనగామ అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు బింగి నరసింహులు, లకన సింగ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీ 40వ వర్ధంతి



జనగామ జూన్ 15 (ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శ్రీ శ్రీ కళా వేదిక జనగామ ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ 40వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్ అధ్యక్షత వహించగా పలువురు కవులు మాట్లాడుతూ.... కదిలేది కదిలించేది పెనునిద్దుర వదిలించేది కవిత్వమని శ్రీశ్రీ తమ సాహిత్యం సృజించారన్నారు. కష్టజీవికి ఇరువైపులా నిలబడ్డ వాడే నిజమైన కవి అని, శ్రీశ్రీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు కవులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జి. కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, పొట్ట బత్తిని భాస్కర్, తౌలుపునూరి రామచంద్రం,చాపల మహేందర్, డాక్టర్ వేముల సదానందం, చిలుమోజు సాయి కిరణ్, అంబాల శివనాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా భగవాన్



సికింద్రాబాద్ జూన్ 15 (ప్రజా మంటలు): ఆల్ ఇండియా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా రెండోసారి పద్మారావునగర్ కు చెందిన ప్రముఖ ఇంటర్నేషన్ మాస్టర్స్ అథ్లెటిక్ ఆర్.పీ. భగవాన్ నియమితులయ్యారు. భగవాన్ ఈ పదవిలో 4 ఏండ్లు కొనసాగుతారు. ఈమేరకు ఆయన్ని ఆలిండియా కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపనా ప్రతాప్ గురువారం అభినందించి, సత్కరించారు. భగవాన్ సారధ్యంలో మాస్టర్స్ అథ్లెటిక్ పోటీల సంఖ్యను పెంచాలని , క్రీడాలను అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

ఆలిండియా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యవర్గం:
ఆలిండియా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం.లక్ష్మన్ రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్గా ఆర్.పీ. భగవాన్, వైస్ ప్రెసిడెంట్ గా ప్రభుకుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డి.లక్ష్మీ, జీపీ లక్ష్మన్ రావు లు నియమితులయ్యారు.

## తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో మున్సిపల్ కార్యాలయంలో ముగ్గుల పోటీ



మెట్‌పల్లి జూన్ 15 (ప్రజామంటలు): మెట్ పల్లి మున్సిపల్ పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ద ఉత్సవాల పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ ముగ్గులు పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులకు గాను ముగ్గులను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి కల్వకుంట్ల సరోజనమ్మ మున్సిపల్ చైర్మన్ రానా వేణి సుజాత సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ వారు పరిశీలన చేసి ఎంపిక చేశారు. ఇందులో గెలుపొందిన ప్రథమ ద్వితీయ తృతీయ ప్రధాన బహుమతులు పొందిన వారికి రేపు నరేంద్ర గార్డెన్ లో జరిగే పట్టణ ప్రగతి లో బహుమతులు ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కోఆప్షన్స్ ఆర్పీలు మహిళా సంఘాల వారు పాల్గొన్నారు.

## టేకు కర్ర పై జిల్లా రూరల్ ఎంఆర్ఓ నేమ్ ప్లేట్ అందజేసిన గుగ్గిల్ల వెంకటేష్



జగిత్యాల రూరల్ జూన్ 15 (ప్రజామంటలు): వినూత్నమైన ఆలోచనలు చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించే వారు కొందరే ఉంటారు, అలాంటి వారిలో జగిత్యాల రూరల్ సంగంపల్లి గ్రామానికి చెందిన గుగ్గిల్ల వెంకటేశ్ వృత్తి రీత్యా వడ్రంగి పని చేస్తాడు. వెంకటేష్ నేమ్ ప్లేట్ స్వయంగా టేకు కర్ర పై చేశాడు. శనివారం జగిత్యాల ఎంఆర్ఓఆఫీస్ లో ఎంఆర్ఓ నవీన్ కుమార్ ను కలిసి తాను రూపొందించిన నేమ్ ప్లేట్ అందించాడు. నేమ్ ప్లేట్ ను ప్రత్యేకంగా పరిశీలించి, వెంకటేష్ కు అభినందనలు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి



చిగురుమామిడి జూన్ 15 (ప్రజామంటలు): హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బోనగిరి కొమురయ్య అనారోగ్యం సమస్యతో భాధపడుతూ గురువారం మరణించారు. దహనసంస్కార ఖర్చులకి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం గ్రామస్తులు సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి కి తెలపగా వెంటనే స్పందించారు..బోనగిరి కొమురయ్య గారి భౌతికయానికి నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు దహన సంస్కార ఖర్చులకి 5,000 వేల రూపాయలు అందించారు. ఆపద సమయంలో సహాయం అడిగిన వెంటనే స్పందించి సహాయం అందించిన మంజులరెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట గ్రామస్తులు, మహిళలు, మంజులక్క యువసేన సభ్యులు తదితరులున్నారు.

## కొందరి కోసం కాదు అందరి కోసం పనిచేస్తా

- ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటా
- వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్



వేలేరు జూన్ 15 (ప్రజామంటలు): వేలేరు గ్రామానికి చెందిన కనకం మల్లయ్య ఇటీవల మరణించగా వారి మృతికి గల కారణాలు తెలుసుకొని కొందరి కోసం కాదు అందరి కోసం పనిచేస్తానని పేదవాడిన ప్రతి కుటుంబానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల రైస్ బ్యాగ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ అత్తెన రాజేందర్, యూత్ అధ్యక్షుడు అక్కల ప్రశాంత్, సలీం మాలిక్, ప్రశాంత్, రాకేష్, శ్రీకాంత్, శివ ,నరేష్, సంపత్, కిష్టయ్య తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు.

## ఎస్సీ "లా పట్టభద్రులకు" ప్రభుత్వ శిక్షణ

జగిత్యాల జూన్ 15 (ప్రజామంటలు): అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ లో 3సం. ల శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తూ జిల్లా అధికారి రాజ్ కుమార్ ప్రకటన జారీ చేశారు. శిక్షణ కాలంలో వేయి రూపాయల స్టైఫండ్ ఇస్తారని, ఈనెల 30 లోగా అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## సీ.ఎస్.ఆర్ కింద ఉస్మానియా దవఖానకు ఎన్.టీ.పీ.సీ సాయం

**కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ ఎక్విప్మెంట్ కు చేయూత**

**ఉస్మానియాతో ఎన్టీపీసీ అగ్రిమెంట్**



సికింద్రాబాద్ జూన్ 15 (ప్రజామంటలు): ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి వచ్చే పేషంట్లకు మెరుగైన వైద్యం అందించేందుకు గాను అవసరమైన అధునాతన మెడికల్ ఎక్విప్మెంట్ అందచేసేందుకు ఎన్.టీ.పీ.సీ సంస్థ ముందుకొచ్చింది. ఈమేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీ.ఎస్.ఆర్) కింద ఆర్థిక సాయం అందించేందుకు గాను గురువారం కవాడిగూడ లోని ఎన్.టీ.పీ.సీ సౌత్ రీజియన్ ఆఫీస్ లో ఉస్మానియా ఆసుపత్రి డెవలప్‌మెంట్ సొసైటీతో ఎంఒఏ (మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్)పై ఎన్.టీ.పీ.సీ అధికారులు సంతకం చేశారు. ఆసుపత్రిలో కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ సర్జరీలో యూరాలజీ విభాగానికి అవసరమైన ఆధునిక మెడికల్ ఎక్విప్మెంట్ ను ఎన్.టీ.పీ.సీ సంస్థ సమకూర్చనుంది. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని ఎన్.టీ.పీ.సీ అధికారులు పేర్కొన్నారు. ఎన్.టీ.పీ.సీ డీజీఎం సవ్యసాచి పాధి, ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.నాగేందర్, అధికారులు దేబాశిష్ చటోపాధ్యాయ, ఎస్.ఎన్.పాణిగ్రాహి, బద్రుద్దీన్ అన్సారీ, పాల్గొన్నారు.

## స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు భార్య సుమతి దేవి మృతి

- మంత్రి కొప్పుల సంతాపం
- నివాళులు అర్పించిన మంత్రి, వారి కుటుంబానికి పరామర్శ
- అంతిమ యాత్రలో పాల్గొన్న మంత్రి కొప్పుల

ధర్మపురి జూన్ 15 (ప్రజామంటలు): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు సతీమణి సుమతి దేవి మృతి. పట్ల రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్ లోని వారి నివాసానికి చేరుకొని భౌతిక కాయం పై పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. జువ్వాడి రత్నాకర్ రావు కుమారులు నర్సింగ్ రావు, నవనీత కృష్ణా రావు, చంద్రశేఖర్ రావులతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం జువ్వాడి సుమతి దేవి అంతిమ యాత్రలో మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. మంత్రి వెంట ఎమ్మెల్యే లు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు, డాక్టర్ సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, హరిచరణ్ రావు తదితరులు ఉన్నారు.



# నేడు థియేటర్లలోకి రానున్న ఆదిపురుష్




## తొలి మూడ్రోజుల అడ్వాన్స్ బుకింగ్స్ పూర్తి
## సియాటెల్‌లో 200 కార్లతో నేడు ర్యాలీ
## ప్రపంచవ్యాప్తంగా త్రిడీలోనూ విడుదల
## హైదరాబాద్‌లో తొలిరోజు వేయి షోలు

ప్రభాస్ నటించిన 'ఆదిరుపుష్' మరి కొన్ని గంటల్లో థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. పంచవ్యాప్తంగా ఈ సినిమాను విడుదల కాబోతున్న విషయం తెల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా భారీ ఎత్తున ఈ సినిమాను విడుదల చేయబోతున్నారు. సినిమాకు ఉన్న బజ్ నేపథ్యంలో భారీ ఎత్తున అడ్వాన్స్ బుకింగ్ జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తర భారతంలోని కొన్ని రాష్ట్రాల్లో అడ్వాన్స్ బుకింగ్ కోసం అభిమానులు సినీ ప్రేమికులు ఒక్కసారిగా బుక్ మై షో, పేటీఎం యాప్స్ పై పడటంతో ఆ రెండు కూడా క్రాష్ అయ్యాయట. కొన్ని గంటల పాటు పలు ప్రదేశాల్లో వాటి సేవలు నిలిపి వేయడం జరిగిందట.సినిమాకు ఉన్న బజ్ నేపథ్యం లో భారీ ఎత్తున అడ్వాన్స్ బుకింగ్ కి ఎగబడుతారనే విషయం తెలిసి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారట. అయినా కూడా అనుకున్న జనాల కంటే ఇంకా ఎక్కువగా ఒకేసారి లాగిన్ అవ్వడంతో ఆ రెండు యాప్స్ కూడా కొన్ని గంటల పాటు కష్టాలు పడ్డట్లుగా సదరు సంస్థల టెక్ నిపుణులు చెబుతున్నారు.ఆదిపురుష్ సినిమా కోసం మొదటి మూడు రోజులకు గాను ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ పూర్తి అయ్యింది. రికార్డు స్థాయి లో సినిమాకు అడ్వాన్స్ బుకింగ్ నమోదు అయిన నేపథ్యంలో రికార్డ్ స్థాయి లో సినిమా యొక్క ఓపెనింగ్ కలెక్షన్స్ ఉండే అవకాశం ఉందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సినిమా కు మినిమం పాజిటివ్ టాక్ వచ్చినా కూడా కనీసం మూడు నాలుగు వారాల పాటు హౌస్ ఫుల్ బోర్డ్స్ కనిపించే అవకాశం ఉంది. సినిమా ఎలాగూ ఎనిమిది వారాల తర్వాత మాత్రమో ఓటీటీ లో స్ట్రీమింగ్ అవ్వబోతున్నట్లుగా ప్రకటన వచ్చింది. కనుక థియేటర్ లకు ఎక్కువ జనాలు క్యూ కట్టే అవకాశం ఉంది. ఇకపోతే అమెరికాలో 'ఆదిపురుష్' కోసం పీపుల్ టెక్ గ్రూప్ నుంచి సియాటెల్ లోని సినీమార్క్ థియేటర్ వరకు మూడు గంటలకు 200 కార్లతో ర్యాలీ చేయనున్నారు. ఆదిపురుష్' విడుదల సందర్భంగా ప్రభాస్, కృతి సనన్, సైఫ్ అలీ ఖాన్ సహా చిత్ర నిర్మాతలకు విషెష్ చెబుతూ ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ ఓ ట్వీట్ చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల హృదయాలను 'ఆదిపురుష్' కొల్లగొట్టాలని ఆశిస్తున్నట్టు పేర్కొంది. ఇండియాలో 'ఆదిపురుష్' సినిమాకు మొదటి రోజు 95 కోట్ల రూపాయల గ్రాస్ వస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఓవర్సీస్ నుంచి 3.7 మిలియన్ డాలర్స్... అంటే ఇండియన్ కరెన్సీలో 30 కోట్లు రావచ్చని అంచనా. మొదటి రోజు ప్రభాస్ రూ.125 కోట్ల గ్రాస్ రాబట్టే అవకాశాలు ఉన్నాయి. హైదరాబాద్ సిటీలో శుక్రవారం ఒక్కరోజు 'ఆదిపురుష్' షోలు 1000కి పైగా పడుతున్నాయి. బెనిఫిట్ షోలను కలిపితే... వెయ్యికి పైగా ఉంటాయి. 'సాహో'కి కూడా వెయ్యి షోలు పడ్డాయి. ఈతరం కథానాయకులలో స్టార్ స్టేటస్ వచ్చిన తర్వాత రాముడి పాత్ర చేసినది ప్రభాస్ ఒక్కరే. 'రామాయణం చేయడం అందరికీ దొరికే అవకాశం కాదు, నీకు దొరికింది. నిజంగా నీ అదృష్టం' అని మెగాస్టార్ చిరంజీవి చెప్పారని ప్రభాస్ సంతోషం వ్యక్తం చేశారు. తెలుగు ప్రజలకు శ్రీ రాముడు అంటే విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు గుర్తుకు వస్తారు. అందువల్ల, రాముడిగా ప్రభాస్ ఎలా చేసి ఉంటారు? 'ఆదిపురుష్' ఎలా ఉంటుంది అని అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ ఆసక్తికి మరికొన్ని గంటల్లో తెర పడనుంది. శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా 'ఆదిపురుష్' త్రీడీలో విడుదల అవుతోంది. అమెరికాలో ముందు రోజు రాత్రి ప్రీమియర్ షోలు వేయనున్నారు. ఏపీ, తెలంగాణలో కంటే అక్కడి ప్రేక్షకులు ముందుగా సినిమా చూడనున్నారు. 'ఆదిపురుష్' చిత్రానికి ఓం రౌత్ దర్శకత్వం వహించారు. దీని కంటే ముందు హిందీలో అజయ్ దేవగణ్ కథానాయకుడిగా 'తానాజీ' చిత్రాన్ని ఆయన తీశారు. ఇందులో సీతాదేవిగా కృతి సనన్ నటించారు. లక్ష్మణుడి పాత్రను సన్నీ సింగ్, హనుమంతుని పాత్రను దేవదత్తా నాగే పోషించారు. లంకేశుడి పాత్రలో సైఫ్ అలీ ఖాన్ నటించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ... రెండు రాష్ట్రాల ఆదిపురుష్' థియేట్రికల్ హక్కులను రూ. 165 కోట్లు ప్లస్ జీఎస్టీకి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తీసుకుంది. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రూపొందుతున్న సినిమాను ఆ సంస్థ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. 'అర్జున్ రెడ్డి' దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో ప్రభాస్ చేయనున్న 'స్పిరిట్' రైట్స్ కూడా తీసుకోనున్నారు. ఆదిపురుష్' థియేట్రికల్ బిజినెస్ బాగా జరిగింది. ఆల్ ఓవర్ వరల్డ్ సుమారు 245 కోట్లకు రైట్స్ విక్రయించారని సమాచారం. రూ. 250 కోట్లు కలెక్ట్ చేస్తే గానీ బ్రేక్ ఈవెన్ అవ్వదు. ప్రస్తుతం సినిమా మీద ఉన్న హైప్ చూస్తే... అన్ని కోట్లు కలెక్ట్ చేయడం పెద్ద కష్టం ఏమీ కాదు. హిట్ టాక్ వస్తే అంతకు అంత కలెక్ట్ చేయవచ్చు కూడా. ఆదిపురుష్' ఫస్ట్ టీజర్ విడుదలైన తర్వాత బోలెడు విమర్శలు వచ్చాయి. కొందరు ప్రభాస్ అభిమానులు కేసుల పెదవి విరిచారు. విజువల్ ఎఫెక్ట్స్ అసలు బాలేదని చెప్పుకొచ్చారు. అటువంటి స్టేజి నుంచి సినిమా మీద హైప్ నెలకొందంటే... ఆ పాటలు, ట్రైలర్ కారణం. విజువల్ ఎఫెక్ట్స్ మీద చిత్ర బృందం గట్టిగా వర్క్ చేసింది. ఏడెనిమిది నెలలు ఓం రౌత్ అండ్ టీమ్ నిద్రపోలేదని తిరుపతిలో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో ప్రభాస్ వ్యాఖ్యానించారు. 'జై శ్రీరామ్' సాంగ్ హిట్ కావడం కూడా కలిసి వచ్చింది.




## నాప్రియుడు విజయ్ వర్మ ..తమన్నా
## వెబ్ సీరిస్ షూట్ సమయంలో పరిచయం



టాలీవుడ్‌లో తమన్నా స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్ లో దాదాపు అందరు స్టార్స్ తో కలిసి నటించింది. ఇప్పుడిప్పుడే మిల్కీ బ్యూటీ కి కాస్త తెలుగులో అవకాశాలు తగ్గడంతో ప్రస్తుతం బాలీవుడ్ కి చెక్కేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్ ఫ్లిక్స్ లో లస్ట్ స్టోరీస్ 2లో నటిస్తోంది. ఆ వెబ్ సిరీస్ చేస్తున్న సమయంలోనే ఆమెకు నటుడు విజయ్‌వర్మతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయమే వారి మధ్య ప్రేమకు దారితీసింది.తమ ప్రేమ విషయాన్ని తాజాగా తమన్నా కన్ఫామ్ చేసింది. విజయ్ తో తనకు ఆర్గానిక్ గా బంధం ఏర్పడిందని అతను ఉన్న చోటు తనకు ఇష్టమైన ప్రదేశం అని చెప్పింది. కాగా ఇప్పటి వరకు తమన్నా తన కెరీర్ లో చాలా సినిమాలు చేసింది. ఎంతో మంది నటులతో నటించింది. దాదాపు 17 సంవత్సరాల నుంచి ఆమె ఇండస్ట్రీలో ఉంది. కానీ ఏ రోజూ లిప్ లాక్ వంటి సన్నివేశాల్లో నటించింది లేదు.గ్లామర్ డాల్ లా కనిపించిందే కానీ ఏనాడు శ్రుతిమించి రొమాన్స్ కూడా చేయలేదు. అలాంటిది లస్ట్ స్టోరీస్ 2లో మాత్రం ఆ రూల్స్ బ్రేక్ చేసింది. తన ప్రియుడు విజయ్‌తో రొమాన్స్ లో మునిగిపోయింది. లిప్ లాక్ సీన్స్ లోనూ నటించింది. ఇప్పటికే విడుదలైన టీజర్స్ లో అడల్ట్ కామెడీ డైలాగ్స్ వినిపిస్తున్నాయి. అలాగే తమన్నా రొమాన్స్ కి సంబంధించిన దృశ్యాలు కూడా వైరల్ అవుతున్నాయి. ఈ సంగతి పక్కన పెడితే తమన్నా విజయ్ వర్మతో రిలేషన్ ని కన్ఫామ్ చేసినప్పటి నుంచి వారి ఆస్తుల గురించి తెలుసుకోవడానికి కూడా నెటిజన్లు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ఆసక్తికర విషయం వెలుగు లోకి వచ్చింది. తమన్నా ఆదాయం తన ప్రియుడి కంటే దాదాపు ఆరు రెట్లు ఎక్కువట. ఆమె దాదాపు 17ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉండటంతోరూ.లక్షల్లో రెమ్యూనరేషన్ అందుకుంది.ఆ డబ్బుంతా ఆమె ఖర్చుచేయకుండడా జాగ్రత్తగా పెట్టుబడులు పెట్టిందట.ముంబయిలో ఓ అపా÷-టం÷-మెంట్ కూడా కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు తమన్నా రూ120కోట్ల నికర ఆదాయం కలిగి ఉండగా విజయ్ వర్మ రూ.20కోట్లు నికర ఆదాయం కలిగి ఉన్నాడట. ఇక విజయ్ వర్మ కెరీర్ ఇప్పుడిప్పుడే స్పీడ్ అందుకుంది. తెలుగు లో నేను లోకల్ లో విలన్ గా నటించి ఇప్పుడు బాలీవుడ్ లో వాంటెడ్ యాక్టర్ గా మారిపోయాడు.



## మాస్ ఫాలోయింగ్ సంపాదించుకున్న శ్రీలీల

ప్రస్తుతం తారాపథంలో దూసుకుపోతున్నది అచ్చ తెలుగు అందం శ్రీలీల. అరంగేట్రం చేసిన అనతికాలంలోనే అగ్ర నాయికల్లో ఒకరిగా పేరు తెచ్చుకుంది. యువతరంలో ఈ భామకు తిరుగులేని ఫాలోయింగ్ ఉంది. ప్రస్తుతం శ్రీలీల తెలుగులో ఆరు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. బుధవారం ఈ ముద్దుగుమ్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె నటిస్తున్న తాజా చిత్రాల తాలూకు కొత్త లుక్స్‌ను విడుదల చేశారు. 'గుంటూరు కారం' చిత్రంలో మహేష్‌బాబుతో జోడీ కడుతున్నది.ఈ సినిమా కొత్త స్టిల్‌లో ఈ సొగసరి సంప్రదాయ లంగావోణిలో మెరిసిపోతున్నది. ఇక బాలకృష్ణ నటిస్తున్న 'భగవంత్ కేసరి' చిత్రంలో శ్రీలీల కీలక పాత్రలో నటిస్తున్నది. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌లో కూడా చూడముచ్చమైన అందంతో ఆకట్టుకుంటున్నది. ఈ చిత్రాలతో పాటు నితిన్-వక్కంతం వంశీ మూవీ, బోయపాటి శ్రీను-రామ్ కాంబో చిత్రం, ఉస్తాద్ భగత్‌సింగ్, ఆదికేశవ, చిత్రాల్లో శ్రీలీల నాయికగా నటిస్తున్నది.

# ఆసియాకప్ షెడ్యూల్ విడుదల

## హైబ్రీడ్ మోడల్‌లో మ్యాచ్‌ల నిర్వహణ
## ఆగస్టు 31న మొదలై సెప్టెంబర్ 17వరకు మ్యాచ్‌లు
## నాలుగు మ్యాచ్‌లు పాక్‌లో..9 శ్రీలంకలో



దుబాయ్,జూన్15 : ఆసియా కప్ 2023 ప్రారంభ, ముగింపు తేదీలను ఏసియన్ క్రికెట్ కౌన్సిల్ గురువారం ప్రకటించింది. ఆగస్టు 31న మొదలై సెప్టెంబర్ 17న ముగియనుంది. వరల్డ్ కప్‌నకు ముందు జరగబోయే ఈ టోర్నీలో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్ తలపడనున్నాయి. మొత్తం 13 మ్యాచ్‌లు జరగనున్నాయి. కాగా.. ఈ టోర్నమెంట్ హైబ్రీడ్ మోడల్‌లో జరగనుంది. నాలుగు మ్యాచ్‌లు పాకిస్తాన్‌లో జరగనుండగా మిగతా 9 మ్యాచ్‌లను శ్రీలంకలో నిర్వహించనున్నారు. 2023 ఎడిషన్‌లో రెండు గ్రూపులుగా జట్లు తలపడనున్నాయి. ఒక్కో గ్రూపు నుంచి రెండు జట్లు సూపర్ ఫోర్ దశకు అర్హత సాధిస్తాయి. సూపర్ 4 నుంచి రెండు జట్లు ఫైనల్స్‌కు చేరుకుంటాయి. కాగా ఆసియా కప్‌కు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఫ్యాన్స్‌కు స్వాగతం చెప్పేందుకు ఎదురుచూస్తున్నట్టు ప్రకటనలో ఏసియన్ క్రికెట్ కౌన్సిల్ పేర్కొంది. టోర్నీ షెడ్యూల్‌ను ఆసియా క్రికెట్ మండలి రిలీజ్ చేసింది. నిజానికి పాకిస్థాన్‌లో ఆసియా కప్ మ్యాచ్‌లను నిర్వహించే అంశంపై అనుమానాలు ఉండేవి. అయితే కొత్త మోడల్‌కు ఆమోదం దక్కడంతో.. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఆసియా కప్ మ్యాచ్‌లు పాక్‌లో జరగనున్నాయి. 2023 ఆసియా కప్‌లో రెండు గ్రూపులు ఉండనున్నాయి. టాప్ రెండు జట్లు సూపర్ ఫోర్ స్టేజ్‌కు వెళ్తాయి. ఆసియా కప్ వేదికల గురించి బీసీసీఐ, పీసీబీ మధ్య వివాదం చెలరేగింది. పాక్‌కు తమ జట్టును పంపబోమని బీసీసీఐ ఇటీవల పేర్కొన్నది. దీంతో రంగంలోకి దిగిన ఏసీసీ కొత్త మోడల్‌కు ఓకే చెప్పింది.

# డబ్ల్యూటీసీ 2023-25 సీజన్ ప్రారంభం

## విండీస్ టూర్‌తో ప్రారంభించనున్న టీమిండియా




న్యూఢిల్లీ,జూన్15 : వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ డబ్ల్యూటీసీ 2023-25 సీజన్‌ను భారత జట్టు వెస్టిండీస్ పర్యటనతో ఆరంభించనుంది. ఈ రెండేళ్లలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ లాంటి మేటి జట్లతో కూడా టీమిండియా తలపడనుంది. వచ్చే నెలలో జరిగే కరీబియన్ టూర్‌లో భారత్ రెండు టెస్టుల సిరీస్ ఆడనుంది. తొలి టెస్టు జూలై 12 నుంచి 16 వరకు డొమినికాలో, రెండో టెస్ట్ జూలై 20 నుంచి 24 వరకు జరగనున్నాయి. రెండుసార్లు డబ్ల్యూటీసీ్గ÷నైల్‌కు చేరిన భారత్.. 2021లో న్యూజిలాండ్, 2023లో ఆస్ట్రేలియా చేతిలో ఓడి రన్నర్‌పగా నిలిచింది. ఓవరాల్‌గా నూతన సీజన్ శుక్రవారం నుంచి జరిగే యాషెస్ సిరీస్‌తో మొదలుకానుంది. విండీస్ టూర్ తర్వాత డిసెంబరు-జనవరిలో దక్షిణాఫ్రికా టూర్‌కు భారత్ వెళ్లనుంది. వచ్చే ఏడాది స్వదేశంలో జనవరి-ఫిబ్రవరిలో ఇంగ్లండ్‌తో, సెప్టెంబరు-అక్టోబరులో బంగ్లాదేశ్‌తో ఆడిన తర్వాత అక్టోబరు-నవంబరులో జరిగే మూడు టెస్ట్ సిరీస్‌లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడనుంది. అనంతరం 2024 నవంబరు-జనవరి 2025లో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాలో టీమిండియా పర్యటించనుంది. మొత్తంగా 2023-25 మధ్య భారత జట్టు 19 టెస్టులు ఆడనుంది.2025 ఇంగ్లండ్ టూర్‌లో టీమిండియాతో తలపడే ఐదు టెస్ట్‌ల సిరీస్ వేదికలను ఇంగ్లండ్ క్రికెట్ బోర్డ్ (ఈసీబీ) ప్రకటించింది. జూన్‌లో జరిగే టెస్ట్ సిరీస్‌కు లార్డ్స్, ఓవల్, ఎడ్జ్‌బాస్టన్, హెడ్డింగ్లీ, ఓల్డ్ ట్రఫోర్డ్‌లను ఖరారు చేసింది. 2025-2031 అంటే ఏడేళ్లకు సంబంధించిన సొంతగడ్డపై జరిగే సిరీస్‌ల షెడ్యూల్‌ను ఈసీబీ విడుదల చేసింది.

# యాషెస్ సీరిస్‌కు ముందు మాటల తూటాలు

## మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ వ్యాఖ్యలు

మెల్‌బోర్న్,జూన్15 : ఎడ్జ్‌బాస్టన్ స్టేడియం వేదికగా తొలి టెస్టుతో యాషెస్ సిరీస్ మొదలవ్వ నుంది. యాషెస్ అంటేనే.. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్ల హోరాహోరీ పోరాటమే కాకుండా ఆటగాళ్ల మధ్య కవ్వింపులు, స్లెడ్జింగ్ గుర్తుకొస్తాయి. తాజాగా ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ తొలి టెస్టుకు ముందు మాటల తూటాలు పేల్చాడు. వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే అతను ఈసారి ఆస్ట్రేలియాను హెచ్చరించాడు. ఇంగ్లండ్ జట్టు ఈ మధ్య అలవర్చుకున్న బాజ్‌బాల్‌ఆట తీరును అతను కొనియాడాడు. ఇంగ్లండ్ ఆటగాళ్లు ఫెరారీ కారు లాంటివాళ్లు. అయితే.. ఆ కారుకు బ్రేకులు లేవు. వాళ్లని ఎదుర్కోవడం చాలా చాలా కష్టం' అని మైఖేల్ వాన్ అన్నాడు. ఐదేళ్లు (2003 నుంచి 2008) ఇంగ్లండ్ టెస్టు కెప్టెన్‌గా ఉన్న వాన్ తమ జట్టును వేగంగా దూసుకెళ్లే ఫెరారీ కారుతో పోల్చడానికి ఓ కారణం ఉంది. గత రెండేళ్ల నుంచి ఆ జట్టు అద్భుతంగా ఆడుతోంది. న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ బ్రెండన్ మెక్‌కల్లమ్ హెడ్ కోచ్‌గా వచ్చాక ఇంగ్లండ్ గేమ్ స్టయిల్ మారిపోయింది. బాజ్‌బాల్ ఆటతో వరుస సిరీస్‌లు గెలిచింది. ఇప్పటివరకు ఆడిన 17 టెస్టుల్లో 12 మ్యాచుల్లో బెన్ స్టోక్స్ బృందం విజయం సాధించింది. ఐదు టెస్టుల యాషెస్ సిరీస్ రేపటితో షురూ కానుంది. 2021లో ఆసీస్ సొంత గడ్డపై ఇంగ్లండ్‌ను ఓడించి, సిరీస్ సొంతం చేసుకుంది. దాంతో, ఆ ఓటమికి ప్రతికారం తీర్చుకోవాలని ఇంగ్లండ్ భావిస్తోంది. ÷ూషెస్ సిరీస్ 1882లో మొదలైంది. తొలి సిరీస్‌లో ఇంగ్లండ్ సంచలన ఆటతో విజేతగా నిలిచింది. అయితే.. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఇంగ్లండ్ 32 సార్లు, ఆస్ట్రేలియా 34 సార్లు ఈ సిరీస్ గెలిచాయి. రికార్డులు చూస్తే ఆసీస్‌దే పైచేయి. మరి ఇప్పుడు విజేతగా నిలిచేది ఎవరు? అనేది ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే..? ఇరు జట్లలోని ప్రధాన ఆటగాళ్లు సూపర్ ఫామ్‌లో ఉన్నారు. బాజ్‌బాల్ ఆటతో ప్రత్యర్థులకు వణుకుపుట్టిస్తున్న ఇంగ్లండ్ యాషెస్‌లో అదే తరహాలో ఆడనుంది. ప్రత్యర్థి ఎవరైనా సరే మా ఆట తీరును మార్చుకోమని కెప్టెన్ బెన్‌స్టోక్స్ ఇంతకుముందే తేల్చి చెప్పాడు.




# మరోమారు సింధుకు నిరాశ

## ఇండోనేషియా టోర్నీలో ఓటమి



న్యూఢిల్లీ,జూన్15 : ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నీలో అయినా పతకం గెలవాలనుకున్న తెలుగు తేజం పీవీ సింధుకు షాక్ తగిలింది. రెండో రౌండ్‌లోనే ఆమె ఇంటిదారి పట్టింది. వరల్డ్ నంబర్ 3 థాయ్ జూ యింగ్ చైనీస్ తైపీ చేతిలో సింధు ఓటమిపాలైంది. థాయ్18-21, 16-21తో జూ వరుస సెట్లలో విజయం సాధించింది. సింధుపై ఆమెకు ఇది వరుసగా తొమ్మిదో విజయం. మ్యాచ్ ఆరంభం నుంచే సింధు తడబడింది. థాయ్ జూ యింగ్ స్ట్రాటజిక్ పాయింట్లతో దూకుడు కనబరిచి వరుసగా నాలుగు పాయింట్లు సాధించింది. ఆ తర్వాత పుంజుకున్న సింధు రెండు పాయింట్లు తెచ్చుకుంది. అయితే.. సింధుపై మెరుగైన రికార్డు ఉన్న ఈ చైనీస్‌తైపీ క్రీడాకారిణి ఆద్యంతం ఆధిపత్యం చెలాయించింది. ఆమె జోరు ముందు భారత షట్లర్ నిలవలేకపోయింది. ఎంతో ప్రయత్నించినా ఒక్క సెట్ కూడా గెలవలేకపోయింది. ఈ ఏడాది ఒలింపిక్ విజేత సింధుకు ఏమాత్రం కలిసి రావడం లేదు. ఇప్పటివరకు ఆడిన తొమ్మిది టోర్నమెంట్‌లలో కేవలం ఏడింటిలోనే ఆమె రెండో రౌండ్ దాటింది. మలేషియా మాస్టర్స్ , థాయ్‌లాండ్ ఓపెన్ టోర్నీల్లోనే సింధు అభిమానులను నిరాశపరిచింది.

# యువ ఆల్‌రౌండర్లపై బీసీసీఐ దృష్టి

## సత్తా కలిగిన 20మంది ఎంపిక
## మూడు వారాలపాటు జాతీయ క్రికెట్ అకాడమిలో శిక్షణ

ముంబై,జూన్15 : నాణ్యమైన యువ ఆల్‌రౌండర్లపై బీసీసీఐ దృష్టి సారించింది. ఈమేరకు 20 మంది సత్తా కలిగిన వారిని ఎంపిక చేసింది. ఆగస్టులో వారికి మూడు వారాలు జాతీయ క్రికెట్ అకాడమి ఎన్‌సీఏలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. వీరిలో..దిగ్గజ బ్యాటర్ సచిన్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ కూడా ఉన్నాడు. దేశవాళీల్లో గోవాకు ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్ ఈసారి ముంబై ఇండియన్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. 'ఈ ఏడాది ఎమర్జింగ్ ఆసియా కప్ (అండర్-23) టోర్నీ జరగనుంది. దాంతో సత్తా కలిగిన యువ క్రికెటర్ల అన్వేషణకు బోర్డు నడుం బిగించింది. ఈ ఆల్‌రౌండర్ల శిక్షణ శిబిరం ఆలోచన ఎన్‌సీఏ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌దే. మూడు ఫార్మాట్ల కోసం ఆల్‌రౌండర్లను తయారు చేయాలనేదే బీసీసీఐ ఉద్దేశం' అని బోర్డు సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. శివసుందర్ దాస్ సారథ్యంలోని సీనియర్ సెలెక్షన్ కమిటీ.. క్రికెటర్ల ప్రతిభ ఆధారంగా ఈ 20 మంది ఆల్‌రౌండర్లను ఎంపిక చేసినట్టు తెలిసింది. 'కేవలం ఆల్‌రౌండర్లనే శిబిరానికి ఎంపిక చేశాం. వీరిలో కొందరు బ్యాటింగ్, మరికొందరు బౌలింగ్ ఆల్‌రౌండర్లు. ఇప్పుడు ఆడుతున్న వయో పరిమితుల గ్రూపు నుంచి తదుపరి దశకు చేరేలా వారి నైపుణ్యాలను మెరుగుపరుస్తాం' అని ఆ అధికారి వివరించారు. వీరిలో సౌరాష్ట్ర సీమర్ చేతన్ సకారియా, పంజాబ్‌కు చెందిన ఎడమ చేతివాటం బ్యాటర్ అభిషేక్ శర్మ, ఢిల్లీ పేసర్ హర్షిత్ రాణా తదితరులున్నారు. అయితే దేశవాళీలతోపాటు ఐపీఎల్ మూడు మ్యాచ్‌ల్లోనూ పెద్దగా ఆకట్టుకోలేకపోయిన అర్జున్ ఎంపికలో ఔచిత్యాన్ని ప్రశ్నిస్తున్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092,PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com